

16లో...

## క్రమబద్ధీకరణకు ఉత్సాహం చూపుతున్న దరఖాస్తుదారులు

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్**


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 13, మార్చి 2025 | 16 పేజీలు


# మూడడుగులు ముందుకు.. ఆరడుగులు వెనక్కి

రెండేళ్ళ కిందట పరిపాలన అనుమతులు పొందిన ఈ పథకం క్షేత్రస్థాయిలో కార్యాచరణలో మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనకకు అన్నచందంగా మారింది. ఇప్పటికే ప్రజల దోసిళ్ళలలో రక్షిత మంచినీటిని అందించి దాహార్తిని తీర్చాల్సిన అమృతయోగం ఇంకెన్నాళ్లల్లో అందుతుందో అన్న ప్రశ్న ఎదురవుతుంది. అమృతయోగం పథకం ఆలస్యంపై ఇటు అధికారులు అటు కాంట్రాక్టర్‌లు చెరో మాటలు

2 లో..

### నత్తనడకన అమృత యోగ నిర్మాణాలు

### పురపాలక ప్రజలకు అమృత జలాలు ఎప్పుడో ..?

### నీరుగారుతున్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

**భువనగిరి, ప్రభాతవార్త :** పురపాలక పరిధిలోని ప్రజలకు సుజల ధారణను అందించాలన్న కేంద్ర ప్రభుత్వ సంకల్పం నీరుగారిపోతున్నట్లు కనిపిస్తుంది. అమృతయోగ పథకం కింద రక్షిత మంచి నీటిని అందించాలనే సంకల్పం ఆదిలోనే హంసపాదిగా మారుతుంది. నిర్ధిష్ట గడువులోగా పూర్తి చేయాల్సిన అమృత యోగం పథకం పనులు ఉమ్మడి నల్గొండ జిల్లాలో నత్తనడకగా సాగుతున్నాయి. పురపాలికల్లో ప్రజల దాహార్తిని తీర్చాలనే మహోన్నత లక్ష్యంతో అమృత్ 2.0 పథకం కింద వారిగా నిధుల వర్షం ఉమ్మడి నల్గొండ జిల్లాకు కురిపించింది. ఉమ్మడి జిల్లాలోని 11 పురపాలికలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాగస్వామ్యంతో 491.46 కోట్ల నిధులను మంజూరు చేసింది. 2023 సెప్టెంబర్ నెలలో పరిపాలన అనుమతులు లభించాయి. మార్చి 2020లోపు అమృతయోగం పనులు పూర్తి చేయాల్సిఉంది.



శిలాఫలకం

నత్తనడకన సాగుతున్న పనులు

# పనులు ఫుల్.. సౌకర్యాలు నిల్

## ఉపాధి కూలీలకు తప్పని తిప్పలు

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)** వేసవికాలం ప్రవేశించగానే గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథక పనులు ప్రారంభిస్తారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం ప్రతి సంవత్సరం కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించాలి. గ్రామాల్లో వ్యవసాయ కూలీలకు వేసవిలో పని ఉండదు. పనులు దొరకక పట్టణాలకు వలస వెళ్తుంటారు. వర్షాకాలం ప్రారంభం కాగానే వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమయ్యే తరుణంలో తిరిగి గ్రామాలకు కూలీలు చేరుకుంటారు. వలసల నివారణలో భాగంగా 2005 సంవత్సరం ఆగస్టు 25న యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. కూలీలు వలసలు వెళ్లకుండా గ్రామాల్లోనే పనులు కల్పించేందుకు గాను ఈ పథకం ఎంతగానో ఉపయోగపడింది.

- పెరుగుతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న కూలీలు
- కనీస సౌకర్యాలు కల్పించని వైనం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న ఉపాధి పనులు
- సౌకర్యాల కల్పనకు అధికారుల చర్యలు

2 లో..



2 లో..

# రైతులు సహకరించాలి

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

కలెక్టర్ హాలియా, ప్రభాతవార్త, మార్చి 12 ప్రస్తుతం సాగులో ఉన్న పంటలు ఎండిపోకుండా ఆయకట్టు చివరి భూముల వరకుసాగునీరు అందించేందుకు జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ గుర్రంపోడు, కనగల్ మండలాల పరిధిలో డి25 కెనాల్ ను తనిఖీ చేశారు. ఈ కాల్వ కింద కాల్వ చివరి భూముల వరకు సాగునీరు



# న్యాయ సేవ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత**

భువనగిరి రూరల్ మార్చి 12 ప్రభాతవార్త జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్, కెనరా బ్యాంక్ , యు. బి. ఐ, సెంట్రల్ బ్యాంక్, ఎస్. బి. ఐ, ఎ. పి. జి. వి. బి, టి జి. జి. బ్యాంక్, కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ లు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ లతో సమావేశాన్ని



2వ పేజీలో..

# పనులు ఫుల్... సౌకర్యాలు నిల్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి సంవత్సరం కొత్త పనులు చేపడుతున్నారు. తాత్కాలిక పనులతో పాటు శాశ్వతంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ పథకం కింద పనులు చేపట్టి పూర్తి చేస్తున్నారు. సంవత్సరంలో 100 రోజులు కూలీలకు పనులు కల్పించేందుకు గాను పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ సౌకర్యాల కల్పనలో మాత్రం ప్రభుత్వము, అధికారులు విఫలమవుతున్నారు. పథకము నీరుగారి పరిస్థితికి వచ్చింది. జాబ్ కార్డు కలిగిన కూలీలంతా ఉపాధి పనులకు వెళ్తుంటారు. చేసిన పనిని యూనిట్స్ వారీగా లెక్కించి వేతనాలను చెల్లిస్తారు. కానీ పనుల వద్ద మాత్రం సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలకు ఇబ్బందులు తప్పడం లేదు. పనులకు ఉపయోగించే పనిముట్లతో పాటు మంచినీటి బాటిల్స్ కూడా కూలీలే పనుల వద్దకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. కనీసం పనుల వద్ద టెంట్లు కూడా ఏర్పాటు చేయడం లేదు. ఎండ వేడిమికి తట్టుకోలేకపోతున్నామని కూలీలు వాపోతున్నారు. కనీసం మెడికల్ కిట్లు కూడా సరఫరా చేయలేని పరిస్థితి ఉంది. పనుల వద్ద కూలీలు గాయపడితే ప్రాథమిక చికిత్స నిమిత్తం అందుబాటులో ఉండాల్సిన అయోడిన్ బ్యాండేజ్ వారేస్ ప్యాకెట్లు వలు మాత్రలు అందుబాటులో ఉండడం లేదు. అధికారులు కూడా ఈ విషయంలో పాలు పోక నిస్సహాయులుగా ఉంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు ఉన్నాయి. కొత్తగా మరో పదకొండు గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు ఉండగా కొత్తగా 24 గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉండగా కొత్తగా ఏడు గ్రామపంచాయతీలను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో పనులు ప్రారంభమయ్యాయి. ఏప్రిల్ ఒకటి నుంచి పనులు మరింత వేగవంతం కానున్నాయి. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం ఏ ఏ పనులు చేపట్టాలో



అధికారులు ముందుగానే నిర్ణయించారు. చెక్ డ్యాముల నిర్మాణం, నీటి తొట్లు, పశువుల పాకల నిర్మాణం, కోళ్ల షెడ్లు, నీటినిల్వ వసతులు, నర్సరీల ఏర్పాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పంట పొలాలకు రహదారుల అనుసంధానం, నీటి కుంటల నిర్మాణము, వన మహోత్సవంలో పండ్ల తోటల పెంపకం, మొక్కల సంరక్షణకు చేపట్టాల్సిన పనులు చేపట్టేందుకు అధికారులు నిర్ణయించారు. పనులను కూడా ప్రారంభించారు. ఏప్రిల్ ఒకటి నుంచి కూలీల సంఖ్య పెరగడంతో పాటు పనులు కూడా మరింత వేగవంతం చేయనున్నారు. జాబ్ కార్డులు కలిగిన కూలీలు ఈ పనులు చేసేందుకు అర్హులు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలలో 2.62 లక్షల కూలీలు జాబ్ కార్డ్స్ కలిగి ఉన్నారు. నమోదైన కూలీలు1.47 లక్షలు నమోదయ్యారు. హాజరవుతున్న కూలీల సంఖ్య మాత్రం తక్కువగానే ఉంది. ముందు ముందు కూలీల సంఖ్య పెరుగుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కూడా కూలీల సంఖ్య ఏప్రిల్ ఒకటి నుంచి పెరగనుంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి ఎండ పెరుగుతుంది. పనుల వద్ద టెంట్లు లేకపోవడంతో చెట్ల నీడ కింద సేద తీర్చుకుంటున్నారు. సొంతంగా మంచినీళ్ల బాటిల్స్ ను వెంట తీసుకొని వెళ్తున్నారు. దాహార్తిని తీర్చుకుంటున్నారు. గతంలో ఒక కూలి ద్వారా తాగునీటి సౌకర్యం కల్పించారు. ప్రస్తుతము కూలీలకు తాగునీరు కల్పించే బాధ్యత గ్రామపంచాయతీలకు అప్పగించడంతో పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు. గ్రామపంచాయతీ లన్నీ ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్నాయి. అధిక సంఖ్యలో ఉన్న కూలీలకు మంచినీరు పనుల వద్ద అందుబాటులో ఉంచాలంటే అధికారులు కూడా ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రోజు మంచి నీరు అందుబాటులో ఉంచాలంటే ఆర్థిక సమస్య వెంటాడుతుంది. ఇప్పటికే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు చేతి మించి ఖర్చులు పెట్టుకొని గ్రామాల్లో పనులు చేస్తున్న సంగతి తెలిసిందే. బిల్లులు మంజూరు కాక నానా అవస్థలు పడుతున్నారు. ఈ క్రమంలో అధికారులు కూడా సౌకర్యాలు కల్పించడంలో ఇబ్బందులను ఎదుర్కోక తప్పడం లేదు. గత మూడేళ్లుగా పనుల వద్ద టెంట్లు కూడా వేయని పరిస్థితి ఏర్పడింది. తప్పని పరిస్థితుల్లో కూలీలు చెట్ల కింద సేద తీర్చుకుంటున్నారు. ముందు ముందు ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయి. వడదెబ్బ కూడా సోకే ప్రమాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని సౌకర్యాలు కల్పించకపోతే సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇది ఇలా ఉండగా ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను నూతన సాంకేతికతను వినియోగిస్తున్నారు. కూలీల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనేందుకుగాను పిసినాల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ప్రవేశపెట్టారు. కూలి ఉదయం పని వద్దకు రాగానే ఫోటో తీస్తారు. పోర్టల్ నమోదు చేస్తారు. పని పూర్తికాగానే తిరిగి ఫోటో తీసి పోర్టల్ లో నిక్షి ప్తం చేస్తారు. పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ సమర్థవంతంగా అమలు చేయడంలో లోపాలు ఉండడంతో లక్ష్యం దెబ్బతింటుంది. ఉపాధి సిబ్బంది కూడా పనుల వద్ద ఉండి కూలీలు చేపట్టిన పనుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. యూనిట్ల ప్రకారం వారికి వేతనము చెల్లించాలి. వివరాలన్నీ క్షేత్రస్థాయిలో నమోదు చేయాలంటే అన్ని రకాల సౌకర్యాలు పనుల వద్ద కల్పించాలి. ఇప్పటికీ కొందరు కూలీలు జాబ్ కార్డ్స్ కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. అనుమతి రాగానే మీరు కూడా ఉపాధి పనులకు వెళ్ళనున్నారు. పనులు కల్పించడమే కాకుండా సౌకర్యాలు కూడా అందుబాటులో ఉంచాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు. పలువురు నాయకులు పనులను పరిశీలిస్తూ కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు పార్టీ ఆదేశాల మేరకు ఉపాధి పనులను పరిశీలిస్తూ కూలీల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి విన్నవిస్తూ అవసరమైతే సమస్యల పరిష్కారానికి ఆందోళనలు కూడా చేస్తున్నారు. అధికారులు స్పందించి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని పలు పార్టీల నాయకులు కోరుతున్నారు.

# మూడడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కు

(మొదటి పేజీ తరువాయి..)





దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 16 పనులకు గాను 122.94కోట్లు, నల్గొండ జిల్లాలో 36 పనులకు గాను 256.65కోట్లు, నల్గొండ జిల్లాలో 26.పనులకు గాను 111.86కోట్లు, 17 మున్సిపాలిటీల పరిధిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిధులు మంజూరు అయ్యాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని హుజూర్‌నగర్, దేవరకొండ మున్సిపాలిటీలను మినహాయించి మిగిలిన 15 మున్సిపాలిటీలకు నిధులు మంజూరు అయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోత్కూరు మున్సిపాలిటీల్లో రూ.12కోట్ల నిధులు మంజూరు అయితే సదరు పనులకు ఎమ్మెల్యే ఆగష్టు 24, 2024న శంకుస్థాపన చేయగా ... అమృత్‌యోగం పనులు నత్తనడకన సాగుతున్నాయి. అదే చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో బీసీ కాలనీ, లకారం, తాళ్లసింగారం, తంగడపల్లిలో త్రాగునీటి సౌకర్యం నిమిత్తం రూ.20కోట్లు మంజూరు అయితే అట్టి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తాళ్లసింగారంలో నేటికి స్థల సేకరణ జరగలేదు. పోచంపల్లి మండల కేంద్రంలోని వెంకటరమణయ్య కాలనీలో 17.5కోట్ల నిధులు మంజూరు అయిన పనులకు ఆగష్టు 14 2024న స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసినా పనులు మాత్రం ఆశించిన స్థాయిలో ముందుకు కదలడం లేదు. ఆలేరు మున్సిపాలిటీల్లో దాహార్తిని తీర్చేందుకు రూ.12కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ పనులు ప్రస్తుతం పిల్లర్ల దశలో ఉన్నాయి. యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో పరిధిలో దాహార్తిని తీర్చేందుకు రూ.32 కోట్ల మంజూరు అయితే పనులు ఆలస్యంగా ముందుకు కదులుతున్నాయి. భువనగిరి మున్సిపాలిటీలో 15.13కోట్ల నిధులు మంజూరు అయితే సదరు పనులలో స్థానిక ఎమ్మెల్యే ఆగష్టు 05, 2024న శంకుస్థాపనలు చేశారు. డబుల్‌బెడ్‌రూం వద్ద నిర్మించతలపెట్టిన ట్యాంకు నిర్మాణం పనులు సున్నాలకే పరిమితం అయ్యాయి. ప్రగతి నగర్‌లో పనులు సైతం అసంపూర్తిగానే ఆగిపోయాయి. రాయగిరిలో చేపట్టాల్సిన ట్యాంకు నిర్మాణాలకు స్థల సేకరణ చేయాల్సి ఉంది. ఇదిలా ఉండగా... చండూరు మున్సిపాలిటీకు 7.20కోట్లు, చిట్యాల మున్సిపాలిటీకు రూ.8.78కోట్లు, ఆల్యా మున్సిపాలిటీకు రూ.10.59కోట్లు, మిర్యాలగూడ మున్సిపాలిటీలకు రూ.63.91కోట్లు, నకిరేకల్ మున్సిపాలిటీకు 17.65కోట్లు, నల్గొండ మున్సిపాలిటీకు రూ.150.97కోట్లు, తిరుమలగిరి మున్సిపాలిటీకు రూ.21.76కోట్లు, నందికొండ మున్సిపాలిటీకు రూ.30.72కోట్లు, నేరేడుచర్ల మున్సిపాలిటీకు రూ.70.70కోట్లు, కోదాడ మున్సిపాలిటీకు రూ.18.16కోట్లు, సూర్యాపేట మున్సిపాలిటీకు రూ.32.66కోట్లు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీకు రూ.27.63కోట్లు, సూర్యాపేట మున్సిపాలిటీకు 207.37కోట్ల చొప్పున ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో 476.65 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. కొండంత లక్ష్యంతో నిధులు మంజూరు అయినా పరిపాలన అనుమతులు పొంది యేండ్లు గడిచిపోతున్నా నేటికి ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో కొన్ని మున్సిపాలిటీల్లో ట్యాంకుల నిర్మాణాలకు స్థల సేకరణ చేయాల్సి ఉండడం గమనార్హం. సంబంధిత అధికారులు స్పందించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్‌యోగ పథకం కింద చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేసి పురపాలకల్లో నెలకొన్న దాహార్తిని శాశ్వతంగా తీర్చేందుకు ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

## రైతులు సహకరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అందుతున్నది లేనిది పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ రైతులు కాలువలకు గండ్లు కొట్టడం, నీరు మళ్లించుకోవడం వంటివి చేయవద్దని, వారి పరిధిలో ఉన్న ఫీడర్ ఛానళ్లు, సబ్ మైనర్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకున్నట్లయితే సాగునీరు సులభంగా వస్తుందని, అలాగే వచ్చే సీజన్ కు నీరు సులభంగా అందుతుందని అన్నారు. గుర్రంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ,అలాగే మారేపల్లి వరకు కాలువను తిరిగి పరిశీలించి అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి ఈరోజు ఎక్కువ నీటిని విడుదల చేసినందున రాత్రి లోపు ఈ కాలువ చివరి వరకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని, వచ్చే నీళ్లన్నింటిని జాగ్రత్తగా వాడుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా కాలువలు,సబ్ మైనర్లలో చెట్లు, పిచ్చి మొక్కలు వంటివి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, వచ్చే సీజన్ కు ఇది బాగా ఉపయోగపడుతుందని తెలిపారు .ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ,పోలీస్, తదితర శాఖల అధికారులు సైతం వచ్చి నీటిని బాధ్యతగా ఆయకట్టు చివరి భూముల వరకు అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. వారి వెంట ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ,డీ ఈ లు, ఏఈ, తదితరులు ఉన్నారు.

## న్యాయ సేవ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నిర్వాహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు లాభదాయకమైన డెట్ స్వాపింగ్ అనగా ఋణ మార్పు, తక్కువ వడ్డీ నదుపాయం వాటిపై ఆర్. బి. ఐ ఇచ్చిన మార్గదర్శకాలపై అధికారులతో చర్చించారు. రైతులకు బ్యాంక్, వ్యవసాయ శాఖ సంయుక్త సమన్వయంతో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. భువనగిరి, రామన్నపేట, రాజాపేటలోని



రైతువేదికలలో వ్యవసాయ న్యాయ సేవ శిబిరాలను ఏర్పాటు చేయడమైనదని ఇట్టి శిబిరాల ద్వారా న్యాయ సహాయం, సలహాలు న్యాయ సేవ సంస్థల ద్వారా అందించటం జరుగుతుందని తెలియచేసారు.

## బుద్ధవనం సందర్శించిన ఎస్టీ, ఎస్సీ కమిషన్ చైర్మన్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 12*

నాగార్జునసాగర్ అంతర్జాతీయ పర్యాట కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎస్టీ ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సందర్శించారు. మంగళవారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన రాత్రికి నాగార్జునసాగర్ కి చేరుకున్నారు. సాగర్ సందర్శనలో భాగంగా లాంచీలో సాగర్ జలాశయంలో పర్యటించిన అనంతరం, నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకున్న చైర్మన్ బృందానికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు స్వాగతం పలికారు. అనంతరం బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. ఆ తర్వాత బుద్ధ చరిత వనం, ధ్యానవనం, స్వపవనం, మహాసుపాన్ని వీక్షి ంచారు. మహా స్థూపం లోని లోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు గడిపారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ బుద్ధ వనం మహా అద్భుతంగా ఉందని ప్రతి ఒక్కరూ సందర్శించాల్సిన ప్రదేశం అన్నారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు ఎస్ టి ఎస్ సి కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి ,రాంబాబు నాయక్, లక్ష్మీ ్మనారాయణ ,శంకర్ నల్గొండ జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ పిడి కోటేశ్వరరావు, స్థానిక ఎస్సై సంపత్ గౌడ్, ప్రోటోకాల్ ఆర్ ఐ దండా శ్రీనివాసరెడ్డి, నిరంజన్ తదితరులు ఉన్నారు.

## ఆపదలో సహాయపడేందుకే లయన్స్ క్లబ్

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 12:*



ఆపదలో సహాయ పడేందుకే లయన్స్ క్లబ్ లు ప్రపంచ వ్యాప్తంగా పని చేస్తున్నాయని ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ లు రేపాల మదన్మోహన్, కోడే సతీష్ కుమార్ లు అన్నారు. మంగళవారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ హాలియా నూతన అధ్యక్షుడిగా వీరమల్ల శ్రీనివాస్, కార్యదర్శిగా సక్రునాయక్, కోశాధి కారిగా రిమ్మలపూడి రామకృష్ణ లను ఎన్నుకొని ఎన్నుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. లయన్స్ క్లబ్ లు సేవే లక్ష ్యంతో పని చేస్తున్నాయని హాలియా లయన్స్ క్లబ్ కూడా పరిసర ప్రాంతంలో నిరుపేదలకు అవసరమైన ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఐ డొనేషన్ గురించి ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఈ సందర్భంగా రేపాల మదన్మోహన్ డయాబెటిక్ కిట్లను, స్పోర్ట్స్ కిట్లను క్లబ్ కు అందించగా వారు హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వీరమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ హాలియా లయన్స్ క్లబ్ ద్వారా నిరుపేదలకు అవసరమైన సేవా కార్య క్రమాలు అందించి డిస్టిక్ లో క్లబ్ ను ముందంజలో ఉంచుతామన్నారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు చిట్టి పోల యాదగిరి, మేడేపల్లి మోహన్ రావు, యడవల్లి నరేందర్ రెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మందడి రామదుర్గారెడ్డి, పేలపూడి బాలకృష్ణ, నులక వెంకట్రెడ్డి, వీరమల్ల కృష్ణయ్య, తరి రాము, గుండా కృష్ణమూర్తి, రేపాల వెంకన్న, చెన్ను వెంకటరెడ్డి, కోడుమూరు వెంకటరామిరెడ్డి, డాక్టర్ రవీందర్ రెడ్డి, కుక్కడపు రమేష్, పోలా వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, మజార్ మోహినిద్దీన్, యోగానంద రెడ్డి, శ్రీకాంత్, నల్గొండ క్లబ్ నుంచి పిచ్చయ్య, శంకర్ రెడ్డి, డాక్టర్ కడిమి హరినాథ్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ కిడ్స్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 12:*

హాలియా మున్సిపాలిటీలోని న్యూ కిడ్స్ పాఠశాలలో బుధవారం స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యా యులై ఆయా పాత్రలో చక్కగా రాణించారు. ముఖ్యమంత్రిగా వెంకట జశ్వంత్, ఉపముఖ్యమంత్రిగా విజయకృష్ణ, మంత్రులుగా భూమిజ,శరణ్య, కలెక్టర్ గా సనా సుమయ అపోలో, ఎమ్మెల్యేగా శశి కుమార్, ఎంపీగా శివ, డీఈవోగా లచ్చిరాం, ఎంఈఓ గా అంజద్ ఖాన్, పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా హరినాథ్ వ్యవహరించారు. విద్యార్థులు ఆయా పాత్రలో చక్కగా రాణించి ఒక్కరోజు పాఠశాలను సమర్థవంతంగా నిర్వహించారు. అధికారుల హోదాలో వచ్చిన విద్యార్థులు పాఠశాల రికార్డులను తనిఖీ చేయగా, ప్రజాప్రతినిధుల వేషధారణలో వచ్చిన విద్యార్థులు పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రధాన సెంటర్ లో మహాత్మా గాంధీ విగ్రహానికి



పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయా పాత్రల్లో చక్కగా రాణించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత అభినందించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల నిర్వహణ పట్ల అధికారులు ప్రజాప్రతినిధుల బాధ్యతలు అధికారాల పట్ల విద్యార్థులు అవగాహన కల్పించడం కోసమే పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఆయా పాత్రలో చక్కగా రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పోలీసుల ముందస్తు అరెస్టులు

*కట్టంగూర్, మార్చి 12, ప్రభాతవార్త*



సర్పంచ్ల పెండింగ్ బిల్లుల విడుదల కొరకై రాష్ట్ర సర్పంచ్ ల సంఘం పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన కట్టంగూర్ మండల సర్పంచ్ ల సంఘం నాయకుడు బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామనగుండ్ల గ్రామ సర్పంచ్ శ్రీ వడ్డే సైదిరెడ్డిని, మల్లారం మాజీ సర్పంచ్ దాసరి సంజయ్ బాబు, పిట్టంపల్లి మాజీ సర్పంచ్ పనస సైదులులను కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం రవీంద్ర ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా అదేవిధంగా అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులను, గ్రామపంచాయతీ వర్కర్లను, మాజీ విఆర్ఏలను పోలీసులు ముందస్తు రెస్ట్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. అరెస్టు అయిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మేడి ఇద్దయ్య, మాతంగి యాదయ్య, ఊట్కూరు శీను, మేడి శ్రీను, ధర్మేందర్ తదితరులు ఉన్నారు. గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చిత్తలూరు జానకి రాములు, అంజి బాబు, నర్సింగ్ శీను, వీఆర్ఏ అసోసియేషన్ జిల్లా నాయకులు మేడి మల్లికార్జున తదితరులు ఉన్నారు.

## మోహన్ రెడ్డిని పరామర్శించిన వైస్ చైర్మన్, నాయకులు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 12** చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర మోహన్ రెడ్డి ఇ ట ీ వ ల అనారోగ్యానికి గురి కావడంతో ఆయన



చికిత్స తసుకుంటూ ఇంటివద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు .బుధవారం హైదరాబాదులోని వారి స్వగృహంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అయితరాజు యాదయ్య,మార్కెట్ డైరెక్టర్ దార యాదయ్య, తొడుసు వీరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సుధాకర్ రెడ్డిలె కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

### జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్

**డిండి,మార్చి 12, ప్రభాతవార్త** డిండి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన మోకురాల నిరంజన్ తన భార్య రాములమ్మలకు పిల్లలు లేనందున వీరిని హతమార్చితే వీరి ఆస్తి తమకు దక్కుతుందని దురుద్దేశంతో మోకురాల నిరంజన్ అన్న కొడుకు మొకురాల శేఖర్ తండ్రి బుచ్చయ్య మరో ఇద్దరితో కలిసి తేది 05052019 రోజున తన వ్యవసాయ క్షేత్రం వద్ద పని చేస్తుండగా వారిపై కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేశారని మోకూరాల నిరంజన్ బావమరిది చింతపల్లి వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదుమేరకు డిండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి ఛార్జ్ షీట్ కోర్టులో సమర్పించగా బుధవారం ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, నల్గొండ కోర్టు నిందితుడు ఏ1 మోకురాల శేఖర్ తండ్రి బుచ్చయ్యకు జీవిత ఖైదు మరియు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. మరో ఇద్దరు నిందితులను నిర్దోషిలుగా తీర్పు వెలువడిచడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు డి.చంద్ర శేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కె.భాస్కర్ రెడ్డి యస్.ఐ, ప్రస్తుత సర్కిల్ ఎస్.సురేష్, డిండి సర్కిల్, డి.రాజు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డిండి,సిడిప కె.కృష్ణ, లైజన్ అధికారులు, పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను జిల్లా ఎస్పి అభినందించారు.

## మహిళను ఎరవేసి విశాంత్ర ఉద్యోగి నుండి 46లక్షలు వసూలు

### -ఫోటోలు, వీడియోలతో బెదిరింపులు...ఇద్దరు నిందితుల అరెస్ట్

### -వివరాలు వెల్లడించిన డిఎస్‌పి రాజశేఖర్‌రాజు



**మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త** విశ్రాంత అటవీశాఖ ఉద్యోగికి ఓ మహిళను ఎరగా వేసి..వీడియోలు, ఫోటోలు చిత్రీకరించి..బ్లాక్ మెయిల్‌ను కొనసాగిస్తూవలు దఫాలుగా అతడి నుండి 46లక్షల నగదు వసూలు చేసిన ఇద్దరినిందితులను బుధవారంమిర్యాలగూడ టూటౌన్ పోలీసులు బుధవారం స్థానికంగా చేపట్టిన వాహన తనిఖీల్లో పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు.స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలను డిఎస్‌పి రాజశేఖర్‌రాజు వెల్లడించారు. మిర్యాలగూడ పట్టణంలోనిశాంతినగర్‌కు చెందిన ఓ వ్యక్తి త్రిపురారం మండలం రాగడప ఫారెస్ట్ సెక్షన్ బీట్ అఫీసర్‌గా పనిచేస్తున్న సమయంలో తిరుమలగిరి(సాగర్)మండలం గట్టుమీదితండాకు చెందిన అంగోతు గణేష్‌తో పరిచయం ఏర్పడింది. దీంతో గణేష్‌ను తన సహాయకునిగా నియమించుకున్నారు.కొంత కాలం తర్వాత ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలన్న దురుద్ధేశంతో ఉన్న గణేష్ ఇదే అదునుగా 2022 సూర్యాపేటలోఫారెస్ట్ సెక్షన్ అఫీసర్‌తో కలిసి మద్యం సేవించాడు. తన ప్లాన్ అమలు చేయడంలో భాగంగా ఓ మహిళను ఫారెస్ట్ అఫీసర్ వద్దకు పంపించి సన్నిహితంగా ఉండాలని సూచించి అ దృశ్యాలను వీడియోలు, ఫోటోలు తీశాడు. బాధితుడైన ఫారెస్ట్ అఫీసర్‌కు అ వీడియోలను, ఫోటోలను చూపించిబెదిరింపులకు దిగడం ప్రారంభించాడు. 2022 నుండి 2024 వరకు సుమారు 19 ప్రామిసరీ నోట్లను సదరు విశ్రాంత ఫారెస్ట్ సెక్షన్ అధికారి కుమార్తెకు, అల్లుడికి చూపించి వడ్డీతో పాటు హోమ్ లోన్ కలిపి రూ.46లక్షలను కట్టించుకున్నాడు. గణేష్ భార్య ప్రమీళ సైతం..ఇదే తరహాలో బ్లాక్ మెయిల్ చేసి కొంత డబ్బును రాబట్టడంతో పాటు బంగారం, అదే విధంగా ఎర్టీగా కారు కొనుగోలు చేసినట్లుతెలిపారు. కాగా తిరుమలగిరి మండలం ఎల్లాపురం తండాకు చెందిన గణేష్, భావమరిది..శంకర్ తన వద్ద వీడియోలు, ఫోటోలు ఉన్నాయని బెదిరించి రూ.2.55లక్షలను అన్‌లైన్‌లో బదిలీ చేయించుకున్నాడు. ఇదే ఏడాది ఫిబ్రవరిలో రూ.3లక్షలు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించడంతో విసిగిపోయిన బాధితుడు..కుటుంబ సభ్యులకు జరిగిన విషయాన్ని చెప్పి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లోఫిర్యాదు చేశారు. వాహన తనిఖీలు చేస్తుండగా..పోలీసులను చూసి పరారవుతున్న క్రమంలో నిందితులైన అంగోతు గణేష్, కుర్ర శంకర్‌లనుఅరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు. నిందితుల నుండి రూ.14లక్షల నగదు, స్మార్ట్ ఫోన్, 4.5. తులాల బంగారం, 10 ఒర్జినల్,9 జీరాక్స్ ప్రామిసరీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. విజయపురిటౌన్, తిరుమలగిరి, వాడపల్లి పోలీస్‌స్టేషనల్లో గణేష్‌పై ట్రాన్స్‌ఫార్మర్లనుంచి కాపర్ చోరీ చేసిన కేసులు నమోదైనట్లు తెలిపారు. ఈ కేసును చేధించిన టూటౌన్ సిఐ నాగార్జున, ఎస్‌ఐలు డి.హరీష్‌రెడ్డి, బి.రాంబాబు, కానిస్టేబుళ్లు పి.బాలకృష్ణ, కె.కళ్యాణ్, ఎండి అక్బర్‌పాషా, ఎం.రామకృష్ణలను జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్ అభినందించారు.

## ఇందిరా వృద్ధాశ్రమంలో అన్నదానం



మునగాల మార్చి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముకుందాపురం లోని ఇందిరా అనాధ వృధాశ్రమంలో కూరపాటి పూర్ణకుమారి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాధల ఆకలి తీర్చడంలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలి అన్నారు. భర్త కూరపాటి. రంగారావు కుమారులు రోహిత్ సాయి కృష్ణ ,గౌతమ్ కుమార్ గా (తక్ దీర్ టీ స్టాల్), వారు ఆశ్రమము లో కూరగాయలు, నిత్యావసరాలు నిల్వచేసుకోవడానికి రూ 25000 రూపాయలు విలువ చేసే ఒక ఫ్రిడ్జ్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కోదాడ మాజీ ఎంపీపీ ఒరుగంటి పాండు విజయలక్ష్మి ౣ నడిగూడెం ఆర్యవైశ్య సంగం అధ్యక్షులు నూనె నాగన్న , కోదాడ వాసవి క్లబ్ సెక్రటరీ పత్తి నరేందర్ ఆశ్రమ నిర్వాహకులు జ్యోతి తదితరులు!!పాల్గొన్నారు.

## ఆర్ఎంపీల నూతన కార్యవర్గం

మునగాల మార్చి 12 ప్రభాతవార్త





మునగాల మండల కేంద్రంలోని ది మునగాల పబ్లిక్ స్కూల్ లో ఆర్.ఎం.పి, పి.ఎం.పి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం గ్రామీణ వైద్యుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మునగాల మండల గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షుడు వెలది. వెంకటప్పా చారి మాట్లాడుతూ పరిమితికి మించి వైద్యం చేయకూడదని రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని అన్నారు. అర్ధాంతరంగా ఆగిపోయిన పారామెడికల్ ట్రైనింగు క్లాసులు మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. మునగాల మండలంలోని ఇబ్బందులు ఉన్న ఆర్.ఎం.పి, పి.ఎం.పి. లకు సంఘం తరఫున వారిని ఆదుకుంటూ మని తెలిపారు. నూతన కమిటీ కోశాధికారి యార్లగడ్డ బిక్షం, నూతన కమిటీ అధ్యక్షుడు వెలది వెంకటప్ప చారి,కార్యదర్శి మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ పులి రాంబాబు, ఉపాధ్యక్షులు చంద్రమోళి, గౌరవాధ్యక్షులు కాజా మొహిద్దిన్ ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ ఎన్నిక నిర్వహణలోజిల్లా నాయకులు ముకుందాపురం సరికొండ, నాగరాజు, లింగయ్య, రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల లక్ష్మీ ౣ నరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనంతరం బ్రహ్మం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంజే, లక్ష ్మణరావు బుర్రి .శ్రీను, కత్తి వెంకన్న, రేపాల మహేష్, జానీ పాషా, శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణికుల్ని ఎక్కిస్తే కఠిన చర్యలు తప్పవు

మునగాల మార్చి 12 ప్రభాతవార్త



ఆటోచోదకులు పరిమితి మించి కూలీలను ఆటోలో తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై ప్రవీణ్ కుమార్ ప్రొబేషనరీ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూపరిమితికి మించి కూలీలను తరలిస్తున్న 5 ఆటోలను మండల కేంద్ర శివారులో పట్టుకొని బుధవారం పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. ఆటోలకు నిబంధనల ప్రకారం ఫైన్స్ విధించారు. కూలీలకు అవగాహన కల్పించారు. ఆటోచోదకులు డ్రైవింగ్ సీట్ కిరువైపులా కూలీలను కూర్చోబెట్టుకోవటం గాని, పరిమితికి మించి కూలీలు ఎక్కించుకున్న చర్యలు తప్ప వ న్నారు ఆటో చోదకుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఆటోకు ఆర్ సి,పొల్యూషన్ క్లియరెన్స్ ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కానిస్టేబుల్ కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ

నడిగూడెం, మార్చి 12, ప్రభాతవార్త:



మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారము దాత ముందుకు వచ్చి ఉచితంగా పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. చివలూరి శ్రీనివాసాచార్యులు జ్ఞాపకార్థం కూతురు, అల్లుడు వేదాంతం చక్రధరాచార్యులు ఉదయశ్రీ లు పాడ్స్ పెన్నులు అందజేశారు. అదేవిధంగా పదవ తరగతిలో వార్షిక పరీక్షల్లో ప్రధమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు రూ.3,116, రూ.2,116, రూ.1,116 రూపాయలు నగదు బహుమతి అందజేయనున్నట్లు చివలూరి రామకృష్ణ పేర్కొన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారము అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



మునగాల మార్చి 12 ప్రభాతవార్త

మునగాల మండల పరిధిలోని పాత ముకుందాపురం గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో బుధవారం స్వపరిపాలనా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయు ల వేషధారణ లో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డీఈఓ, ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా పాఠాలను బోధించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే కష్ట పడి ఉన్నత విద్య లు అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రామ్మూర్తి,సిఆర్పి కమల్ల కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్తురి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరామ్, నాగార్జున, రవి,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



మునగాల మార్చి 12 ప్రభాతవార్త

మునగాల మండల పరిధిలోని తాడ్వాయి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక్కరోజుఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నెమ్మది ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే ఉన్నత లక్ష్యాలతో చదువుపై దృష్టిసరించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రణాళిక బద్ధంగా చదువుకున్నప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చు అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయ పాత్ర పోషించిన తీరు పలువురు చూపర్లను ఆకట్టుకుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయు రా లు అమరగాని సరిత, అంగన్వాడీ టీచర్ మాలోత్ రాణి, అంగన్వాడీ ఆయా గుగులోత్ తులసి, మధ్యాహ్న భోజన ఏజెన్సీ మాలోత్ జ్యోతి, హెల్త్ వర్కర్ మాలోత్ భీముడు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోదాడ పట్టణ సిఐగా శివశంకర్

కోదాడ, మార్చి 12, ప్రభాతవార్త:



పట్టణ సీఐగా శివ శంకర్ నాయక్ బుధవారం బాధ్యతలను స్వీకరించాడు గతంలో ఇక్కడ పనిచేస్తున్న టి రాము సాధారణ బదిలీలలో భాగంగా హైదరాబాదుకు బదిలీ కాగా నల్లగొండలో పనిచేస్తున్న శివశంకర్ కోదాడకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కోదాడలో సీఐగా పనిచేసిన అనుభవం ఉన్న తనకు కోదాడ పట్టణం పై అవగాహన ఉందన్నారు. ట్రాఫిక్ సమస్యలతో పాటు పట్టణంలో దొంగతనాలు. ఇతర అసాంఘిక కార్యక్రమాల పట్ల దృష్టి సారించి పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.




## వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్



అనంతగిరి మార్చి 13 ప్రాభాత వార్త :

మండల కేంద్రానికి చెందిన తోడెటి శ్రీకాంత్ వివాహ వేడుకలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మండల నాయకులతో ముచ్చడించారు. ఆయన వెంట బి అర్ ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా బోసు, ఉపాధ్యక్షుడు అఫ్జల్,నాయకులు పందిరి వీరయ్య,ఐయిత బోయిన వెంకటేశ్వర్లు,ఎస్ డి సైదా,ఏడుకొండలు, యాకుబ్,బుర్ర బాబు,కంటు శ్రీకాంత్,శ్రీను,దేవరపల్లి నాగరాజు, తదితరులు ఉన్నారు.

## కూలీలకు మౌలిక వసతులు కల్పించాలి



నడిగూడెం, మార్చి 12, ప్రభాతవార్త:

ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాటలో భాగంగా నడిగూడెం మండలం కేశపురం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సర్వేలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ పాల్గొని మాట్లాడారు. పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. తీవ్రమైన ఎండలు ఉన్నందున మంచినీటి సౌకర్యం టెంటు ఏర్పాటు చేయాలని అన్నారు. ముందు ముందు ఎండలు మరింత పెరగనున్నందున సౌకర్యాలు కల్పించకపోతే ఇబ్బందులు కలుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎస్కే మస్తాన్, శాఖ కార్యదర్శి పప్పుల విజయ్ కుమార్, మొక్క జీడయ్య, పి ప్రశాంత్, శ్రీను, వీరయ్య, నాగయ్య, గాంధీ, యశోద, నాగలక్ష్మి ౣ, కోటమ్మ, స్వరాజ్యం,పూలమ్మ, ఎంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ మండల అధ్యక్షుడుగా నాగార్జున



నడిగూడెం, మార్చి 12, ప్రభాతవార్త:

నడిగూడెం మండల స్వేరోస్ నూతన అధ్యక్షుడిగా నడిగూడెం గ్రామానికి చెందిన గంటేపంగు నాగార్జున ను ఎన్నిక చేసినట్లు స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడపంగు నాగార్జున తెలిపారు. బుధవారం నడిగూడెంలో జరిగిన స్వేరోస్ కార్యకర్తల సమావేశంలో ఎన్నిక చేసి నియామక పత్రం అందించారు. ఈ నెల 15వ తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు జరిగే భీమ్ దీక్ష విజయవంతానికి నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు పందిటి క్రాంతికుమార్, ఉస్మానియా విద్యార్థి నాయకుడు గంటెపంగు నాగరాజు, దున్నా ప్రమోద్,పాత కోట్ల ఆకాష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బంధం చుట్టూ ఉన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

*బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త:*

మండలంలోని జమీలాపేట గ్రామంలోని బంధం దగ్గర మంచినీటి బోరు చుట్టూతా ఉన్న డ్రైనేజీ వాటర్ తొలగించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పోరుబాటలో భాగంగా జమీలాపేట గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రరెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళిక లేకుండా రాయరావుపేట్ డ్రైనేజీ వాటర్ ను జమ్మిలాపేట బంధం దగ్గర వదలడంతో రోడ్డు అడ్డం ఉండడంతో మంచినీటి బోరు చుట్టూ డ్రైనేజీ వాటర్ నిల్వ ఉండడంతో మంచినీళ్లు కలుషితమై ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రేసు



రామచంద్రారెడ్డి, నాయకులు బగ్యారి సంజీవ, బార్ల సుధాకర్ రెడ్డి, రాజ్యలక్ష్మి ్మ, నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని పక్కదారి పట్టించిన మిల్లర్లపై కఠిన చర్యలు

*అదనపు కలెక్టర్ వీరారెడ్డి*

భువనగిరి రూరల్ మార్చి 12 ప్రభాతవార్త :రాష్ట్రవ్యాప్తంగా మిల్లర్లు ప్రభుత్వానికి అందజేయవలసిన సిఎంఆర్ బియ్యాన్ని తుది గడువులోగా అందజేయడానికి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డిఎస్ చౌహాన్ హైదరాబాదులో బుధవారం జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా మేనేజర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో సిఎంఆర్ డెలివరీ వేగవంతం చేయడానికి అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి జిల్లా రైస్ మిల్లర్లు ఇతర అధికారులతో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఒక్క మిల్లర్ కమిషనర్ ఆదేశాలను తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు. ఎవరైనా మిల్లర్లు ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే అట్టి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటినుంచి జిల్లా లో ఏర్పాటు చేసిన తనిఖీ బృందాలు మిల్లులను తనిఖీ చేసి నివేదికలు ఎప్పటికప్పుడు సమర్పించాలని ఈ సందర్భంగా కోరారు. మిల్లర్లు బియ్యం డెలివరీ వేగవంతం చేసిన ఎడల రానున్న యాసంగి పంట కాలంలో వచ్చే ధాన్యానికి తగు స్థలం ఏర్పడుతుందని అదేవిధంగా ఇప్పుడు బియ్యం సరఫరా పూర్తి చేయని మిల్లర్లకు ఎట్టి పరిస్థితులలోనూ ధాన్యం కేటాయింపులు చేయమని తెలియజేశారు. జిల్లా మిల్లర్లు తాము దించుకున్న ధాన్యానికి గాను సరిపడు బ్యాంకు గ్యారంటీని సమర్పించే ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రైస్ మిల్లర్లతో పాటు పౌరసరఫరాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ సేవ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత

*భువనగిరి రూరల్ మార్చి 12 ప్రభాతవార్త:*



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత ఆధ్వర్యంలో లీడ్ బ్యాంక్, కెనరా బ్యాంక్ , యు. బి. ఐ, సెంట్రల్ బ్యాంక్, ఎస్. బి. ఐ, ఎ. పి. జి. వి. బి, టి జి. జి. బ్యాంక్, కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్ లు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ లతో సమావేశాన్ని నిర్వాహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు లాభదాయకమైన డెట్ స్వాపింగ్ అనగా ఋణ మార్పు, తక్కువ వడ్డీ సదుపాయం వాటిపై ఆర్. బి. ఐ ఇచ్చిన మార్గదర్శకాలపై అధికారులతో చర్చించారు. రైతులకు బ్యాంక్, వ్యవసాయ శాఖ సంయుక్త సమన్వయంతో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. భువనగిరి, రామన్నపేట, రాజాపేటలోని రైతువేదికలలో వ్యవసాయ న్యాయ సేవ శిబిరాలను ఏర్పాటు చేయడమైనదని ఇట్టి శిభిరాల ద్వారా న్యాయ సహాయం, సలహాలు న్యాయ సేవ సంస్థల ద్వారా అందించటం జరుగుతుందని తెలియచేసారు.

## సీసీ రోడ్ల పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

*ఆత్మకూరు(ఎం) మార్చి12 ప్రభాతవార్త:*



మండలంలోని రాంనగర్ కాలనీలో వనం చంద్రయ్య ఇంటి నుండి కొండపల్లి ముత్యాలు ఇంటి వరకు, నల్ల నర్సయ్య ఇంటి నుండి వనం భారతమ్మ ఇంటి వరకు పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల ఏర్పాట్లకు జేసీబీ తో చదును చేస్తున్న పనులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు చేయుటకు 15 లక్షల రూపాయల నిధులను విడుదల చేసినట్లు తెలిపారు. త్వరలో ఆత్మకూరు పట్టణ కేంద్రంలో పూర్తి స్థాయిలో రోడ్లు వేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు పైళ్ల దామోదర్ రెడ్డి, పెద్దిటి అంజి రెడ్డి, కోరే యాదగిరి, కోరే మల్లేశం, యెలగందుల శ్రీను, బాసాని శంకర్, కొండపల్లి ముత్యాలు, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, యూత్ కాంగ్రెస్ నాయకులు తవిటి రాజు, దిగోజు సురేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులు అయినావేళ

*బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త:*



మండలంలోని రాయరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా చక్కటి బోధన చేశారు. మాజీ సర్పంచ్ బొంర సంతోషరమేష్ పాల్గొన్ని విద్యార్థులను అభినందించి ఘనంగా సన్మానించారు. అదే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మహిళా దినోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు సునీత, ఉపాధ్యాయులు పద్మ, కవిత, శ్రీలత, అంగన్వాడీ టీచర్ లక్ష్మి ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

*ఆత్మకూరు(ఎం) మార్చి 12 ప్రభాతవార్త:*



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ లను పంపిణీ చేశారు. మండలంలోని కోరటికల్, పల్లెపహాడ్, మొరిపిరాల, ఖప్రయిపల్లి గ్రామలలో కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ లను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెఎస్ జిల్లా నాయకులు కాంభోజు భాను ప్రకాష్, కోరటికల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, పల్లెపహాడ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు సుంకరి పరుశరాములు, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, కోరటికల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, ఆత్మకూరు పట్టణ బీఆర్ఎస్వీ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్, కొత్తపల్లి పెంటయ్య, నూనెముంతల విజయ్, అకిరెడ్డి, శ్రవన్, కొత్తపల్లి నర్సయ్య, మండల బీఆరెస్వి సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, వివిధ పాఠశాలల ఉపాద్యాయులు, యాట ప్రవీణ్ ఎస్.కె యాకుబ్, దండు శశి కుమార్, సందీప్, వస్తుపుల హరికిషన్, కొమ్ము అజయ్, ఎడ్ల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొండమడుగు పశువుల సంత వేలం 91 లక్ష 18 వేలు

*బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త:*

మండలంలోని కొండమడుగు గ్రామ పంచాయతీ 20252026 సంవత్సరం పశువుల సంత వేలం బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ ఎంపిఓ మాజిద్, పంచాయతీ కార్యదర్శి అలీవేలు ఆధ్వర్యంలో బహిరంగ వేలం నిర్వహించగా మీసాల రాములు కడెం బీరప్ప లు చివరి వరకు పోటాపోటీగా వేలంపాటలో పాల్గొనగా 91 లక్ష 18 వేలకు కరం బీరప్ప సొంతం చేసుకున్నాడు. అదే విధంగా సైకిల్ స్టాండ్ వేలం 5 లక్షల 91 వేలకు సైతం కడెం బిరప్ప సొంత చేసుకున్నారు. ఈ ఒక్క కాల పరిమితి 01 ఏప్రిల్ 2025 నుంచి 31 మార్చి 2026 వరకు వుంటుందని స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భాషబోయిన పెంటయ్య, రంగ గోపాల్, యర్కల శ్రీనివాస్ గౌడ్, చింతల సుదర్శన్ రెడ్డి, వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, రవి, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దోటి నారాయణ

మునుగోడు,12మార్చి,(ప్రభాతవార్త):



మండలంలోని బీరెల్లి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దోటి నారాయణను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా బుధవారం ఉత్తర్వులు వెలువడగా, ఈ మేరకు ఎపిసి ,కార్యదర్శి ఉత్తర్వులను జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన నారాయణకు మండలంలోని పలువురు అధికారులు, ప్రముఖులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

## రత్తిపల్లి గ్రామాన్ని సందర్శించిన మిషన్ భగీరథ అధికారులు

మునుగోడు,12మార్చి,(ప్రభాతవార్త):



రత్తిపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు గత 10 రోజులుగా గ్రామానికి రావాల్సి వాటా 80వేల లీటర్లు నీళ్ల సరిగ్గా రావడంలేదని ,ఇట్టి విషయాన్ని సంబంధిత జిల్లా ఈఈకి గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేయడంతో, బుధవారం సంబంధిత అధికారులు గ్రామాన్ని సందర్శించారు. గ్రామానికి వచ్చే పైప్‌లైన్‌లు,నీటి విడుదలపై చర్చించి ,ఎక్కడైనా సమస్యలు ఉంటే రెండు రోజుల్లో పరిష్కరించి గ్రామానికి నీళ్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్తిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్‌గౌడ్, కార్యదర్శి రవీందర్‌రెడ్డి,ఏఈ అజయ్,సూపర్వైజర్ లింగస్వామి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రవికుమార్‌ను పరామర్శించిన ...చెరుకు లింగంగౌడ్

మర్రిగూడ,12మార్చి,(ప్రభాతవార్త):



తెలంగాణ కల్లుగీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ తెలంగాణ భవన్‌లో స్పృహ తప్పి పడిపోవడంతో కుడికాలు బోన్ ఫ్రాక్చర్ కాగా,వారిని బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ బుధవారం పరామర్శించి ,త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

## ఘనంగా రథోత్సవం

నాంపల్లి,12మార్చి,(ప్రభాతవార్త):



మండలంలోని టిపి గౌరారం గ్రామంలో శ్రీ చలిదోన లక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు ,హోమం నిర్వహించి అనంతరం రథం లాగారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఏఈఓ జైరామయ్య,చైర్మన్ వట్టికోటి రవి,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి సిఐగా దూది రాజు

మర్రిగూడ,12మార్చి,(ప్రభాతవార్త):



నాంపల్లి సిఐగా దూది రాజు నేడు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిఐగా అనంతుల నవీన్‌కుమార్ హైద్రాబాద్ బదిలీ అవ్వగా,నల్లగొండ జిల్లా కేంద్రం నుండి నాంపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా దూది రాజు నేడు పదవి బాధ్యతలను స్వీకరించనున్నారు. గతంలో మర్రిగూడ ఎస్ఐగా పనిచేసిన ఆయన నాంపల్లి సిఐగా పదవి బాధ్యతలను చేపట్టడంపై నాంపల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గుడి తండాను సందర్శించిన ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ వెంకటయ్య

కొండమల్లేపల్లి,12మార్చి,(ప్రభాతవార్త):



ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,కమీషన్ సభ్యులు జిల్లా శంకర్,నీలా దేవి,లక్ష్మీనారాయణ,రాంబాబు నాయక్‌లు బుధవారం నాగార్జున సాగర్‌నుండి హైద్రాబాద్ వెళుతూ మార్గమధ్యలో కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుడితండాలో కొద్దిసేపు ఆగారు.ఈ సందర్భంగా పెళ్లిపాకల జలాశయం సామర్థ్యం వల్ల గుడితండా ముంపుకు గురవుతుందని ,తండావాసులకు అన్ని సౌకర్యాలతో కూడిన పునరావాసం కల్పించాలని పలువురు తండావాసులు వారికి విన్నవించారు.అనంతరం కమీషన్ సభ్యులు గుడితండాకు చెందిన నేనావత్ రాంబాబు నాయక్ చైర్మన్ సభ్యులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తండాకు చెందిన శంకర్‌నాయక్,సెక్రు,హనుమ,చిట్టిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్కాలర్‌షిప్,ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కొండమల్లేపల్లి,12మార్చి,(ప్రభాతవార్త):



రాష్ట్రంలో విద్యార్థుల స్కాలర్‌షిప్,ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని ,విద్యాశాఖ మంత్రిని నియమించాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామావత్ లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం మండల కేంద్రంలో మండల కమిటీ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూవిద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, తెలంగాణలో ఉన్నత విద్య సంక్షోభంలో ఉందని అన్నారు.గత ప్రభుత్వం విద్యార్థుల చదువుపై చిన్న చూపు చూసిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి స్కాలర్‌షిప్‌లు ,ఫీజులు విడుదల చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిందని,అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా మంజూరు ప్రకటనకూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్,ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నాయకులు జొన్నలగడ్డ చరణ్,రమావత్ శ్రీరామ్,సాయిరామ్,శరత్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడివోగా శర్మ

నాంపల్లి,12మార్చి,(ప్రభాతవార్త):



ములుగు జిల్లానుండి 317జివోలో భాగంగా నాంపల్లి ఎంపిడివోగా పల్లి వెంకటశ్రీరామ కృష్ణ శర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పని చేసిన మేరీ స్వర్ణకుమారి 317లో భాగంగా సిద్దిపేట జిల్లాకు బదిలీపై వెళ్లారు.బాధ్యతలు స్వీకరించిన శర్మను పలువురు సిబ్బంది శాలువాతో సన్మానించారు.




## ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పెరిక అంజయ్య

చండూరు రూరల్,12మార్చి,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల తెగల కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,ఎస్సీ కమీషన్ మెంబర్ జిల్లా శంకర్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ అట్రాసిటీ కేసులను తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.

## చండూరు నూతన సిఐగా ఆదిరెడ్డి

చండూరు,12మార్చి,(ప్రభాతవార్త):



చండూరు నూతన సిఐగా ఆదిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆదిరెడ్డి మహబూబ్ నగర్ మల్టీజోన్‌లో వెయిటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తూ ,చండూరుకు సిఐగా బాధ్యతలు స్వీకరించారు. చండూరు సిఐ విధులు నిర్వహిస్తున్న ఏ.వెంకటయ్య హైద్రాబాద్ కమీషనరేట్‌కు బదిలీ అయ్యారు.

## తపస్ మహిళా అధ్యక్షురాలిగా సునీత

చింతపల్లి,12మార్చి,(ప్రభాతవార్త):



ప్రాంతీయ ఉపాధ్యాయుల సంఘం (తపస్) చింతపల్లి మండలశాఖ మహిళా అధ్యక్షు రాలిగా ప్రాథమికోన్నత పాఠశాల నెల్వలపల్లి ఎస్జీటి టీచర్ సనీతను ఏకగ్రీవంగా ఎన్ని కోవడం జరిగిందని తపస్ మండల అధ్యక్షుడు సోనగంటి వేణు గోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సునీత మాట్లా డుతూ తనను మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకున్నందుకు తపస్ మండలశాఖ,జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలిపాచారు.సంఘ విస్తరణకోసం ,ప్రభుత్వ బడుల బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు.

## మాజి సర్పంచ్‌ను పరామర్శించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 12



నార్కెట్‌పల్లి మండలం నెమ్మని గ్రామ మాజీ సర్పంచ్ గంట నర్సిరెడ్డి అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని చిరుమర్తి ఆకాంక్షించారు.

# మేటి విశ్వవిద్యాలయంగా ఎం.జి.యు ప్రతిపాదనలు

## 309 కోట్లతో అభివృద్ధి పనులపై ప్రణాళికలు
## -పరిశీలించిన ఇన్స్పెక్షన్ కమిటీ



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 12** మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయ అభివృద్ధికై నివేదించిన వివిధ ప్రతిపాదనలకు స్పందనగా,తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఆచార్య విద్యాధర రెడ్డి,ఆచార్య బాలకృష్ణ, ఆచార్య మృణాళిని,ఆచార్య శోభారాణిల పరిశీలన బృందం బుధవారం యూనివర్సిటీని సందర్శించి ప్రతిపాదనలను సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంజియు ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విశ్వవిద్యాలయ స్థితిగతులు మరియు ప్రభుత్వానికి నివేదించిన అభివృద్ధి ప్రతిపాదనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.రాబోవు విద్యాసంవత్సరం నుండి,ఎల్ ఎల్ బి ,ఎల్ ఎల్ ఎం, బీఈడీ,ఎంఈడి,బిపిఈడి,ఎంపిఈడి,ఎం ఏ గవర్నర్స్ అండ్ పబ్లిక్ పాలసీ,ఎం ఏ డెవలప్మెంటల్ స్టడీస్,బీఫార్మసీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు అందుకు తగిన అధ్యాపక పోస్టులు మరియు కళాశాల భవనాలకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి అందించినట్టు తెలిపారు.నల్లగొండ జిల్లా నిరుద్యోగ యువతకు సహాయకారిగా నైపుణ్యాభివృద్ధి కొరకు సంస్థ ఏర్పాటుకు మరియు సెల్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ బడ్జెట్ కోర్సులుగా మార్పునకు ప్రతిపాదనలు అందించినట్లు వివరించారు.మొత్తం భవనాల నిర్మాణము మరియు అధ్యాపక నియామకాలకై ప్రభుత్వానికి నివేదించినట్లు,వివిధ భవనాల నిర్మాణానికి మొత్తం 309.65 కోట్ల రూపాయల ప్రతిపాదనలు అందించినట్లు తెలిపారు.విశ్వవిద్యాలయ ప్రతిపాదనలను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఇన్స్పెక్షన్ కమిటీ ఆచార్య విద్యాధర రెడ్డి నేతృత్వంలో విశ్వవిద్యాలయాన్ని సందర్శించి వారి ప్రతిపాదనలను కూలంకుశంగా పరిశీలించి,అందుబాటులో ఉన్న సదుపాయాలను ప్రత్యక్షంగా పరిశీలించి నివేదికను రూపొందించారు.ఇన్స్పెక్షన్ కమిటీ పానగల్ క్యాంపస్,ఇంజనీరింగ్ కళాశాల,ఆర్ట్స్ కళాశాల,సైన్స్ కళాశాల మరియు స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ప్రత్యక్షంగా పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గోప్యంగా రూపొందించిన ఈ నివేదికను ఇన్స్పెక్షన్ కమిటీ ప్రభుత్వానికి,ఉన్నత విద్యా మండలికి సమర్పించనున్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి,ఓ ఎస్ డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి,ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి,ఐక్యుసి డైరెక్టర్ డా. దోమల రమేష్,ఆడిట్ సెల్ డైరెక్టర్ డా.వై ప్రశాంతి కళాశాలల ప్రిన్సిపాల్‌లు సుధారాణి,డా కే.ప్రేమ్ సాగర్,అరుణ ప్రియ,డా శ్రీదేవి,ఆచార్య రేఖ,హరీష్ కుమార్,సిఓఈ డా.ఉపేందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బోధనతో మెప్పించి... ఉపాధ్యాయులుగా రాణించి!!

## సౌమ్య విద్యామందిర్ లో ఉత్సాహంగా స్వయం పరిపాలన!!
## ఉపాధ్యాయులుగా, పాలకులుగా విద్యార్థులే





**చిట్యాల రూరల్, మార్చ్ 12, ప్రభాతవార్త :** విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకే స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎస్.వి.ఎం పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్.వి.ఎం) పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని విద్యార్థులు బుధవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకరోజు అధికారులు, రాజకీయ నాయకులు, ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులుగా తమ హావభావాలతో అలరించి మెప్పించారు. ప్రిన్సిపల్ గా కొండ విన్ని, వైస్ ప్రిన్సిపాల్ గా బోగ ఆనంది, జిల్లా పాలనాధికారిగా మెట్టు వర్షిత, విద్యాశాఖ మంత్రిగా రుద్రారపు శివసాయి, జడ్పీ చైర్మన్ గా కొండ విశ్వసాయి, జిల్లా విద్యాధికారిగా ఆకుల శ్రీనాథ్, జిల్లా ఉప విద్యాధికారిగా ఆవుల మత్స్యగిరి, మండల విద్యాధికారిగా మెట్టు యశ్వంత్ తమ విధులను నిర్వర్తించి పాఠశాల, తరగతుల నిర్వహణను పర్యవేక్షి ంచారు. ఉపాధ్యాయులుగా మల్లి కార్జున్, సుప్రీత్, శ్రీరామ్, అఖిల్, కార్తీక్, మహేందర్, ప్రణీత్, యశ్వంత్, శివకృష్ణ, శివతేజ, సనిత్ కుమార్, సిద్దార్థ, పృథ్వీరాజ్, రచిత, రిషా, ప్రణవి, వందన, శృతి, రిషిక, సారిక, జ్యోతి, మెహ్రీన్, వేదశ్రీ, వర్షిత, ఇందు, కావ్య, హన్సిక ప్రత్యేక అలంకరణలో ఉపాధ్యాయులను అను కరిస్తూ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించిన తీరు ఆకట్టుకుంది. పీఈటీలు పాఠశాల గ్రౌండ్ లో విద్యార్థులతో వ్యాయామం, యోగాసనాలను వేయించారు. వివిధ హోదాల్లో విద్యార్థులు విధులు నిర్వహించడం చూసిన వారి తల్లిదండ్రులు మురిసిపోయారు. తమకు చదువు చెప్పిన టీచర్ల ముందే ఉపాధ్యాయుల, పాలకుల అవతారం ఎత్తారు. ఉపాధ్యాయులు వారిలోని ప్రతిభ నైపుణ్యాలను, వెలికి తీశారు. రాజకీయ నేతల పాత్రలో ఉన్న విద్యార్థులు ప్రత్యేక వాహనాలలో పాఠశాలకు చేరుకున్నారు. విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఆశాఖ మంత్రిని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో మనోవికాసానికి, నాయకత్వ లక్షణాలు పెంపొంద డానికి ఉపయోగపడతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంత జటిలమైందో ఒకరోజు అనుభవంలో నేర్చుకున్నామని విద్యార్థులు తమ అనుభవాలను తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం పెద్దబాలశిక్ష పుస్తకాలు, నిఘంటువులను బహు మతులుగా అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందచేత

*చిట్యాల, మార్చి 12, ప్రభాతవార్త*



స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పట్టణానికి చెందిన 7 వార్డ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిట్ట స్వామి బుధవారం పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఈ నెల 21 నుండి ప్రారంభమయ్యే పరీక్షలకు హాజరై మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**చిట్యాల, మార్చ్ 12, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్య క్రమంలో ప్రజల పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య పిలుపునిచ్చారు. మున్సి పాలిటీలోని నాలుగు, ఐదు వార్డుల్లో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. కృష్ణ వాటర్ పైప్ లైన్ పగిలిపోయి సుమారు 8 నెలలు గా త్రాగునీరు కలుషితమై, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణకార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, మేడి సుగుణమ్మ, జిట్ట స్వామి, వీరమల్ల చంద్రమోళి, కడకంచి అండాలు , ఎల్లమ్మ ప్రేమలత తదితరులు ఉన్నారు.






## నకిరేకల్ మండల కేంద్రంలో ఐద్వా ఆవిర్భావ వేడుకలు

*నకిరేకల్ .ప్రభాత వార్త .మార్చి 12*

నకిరేకల్ పట్టణంలో బుధవారం రోజు మూసి రోడ్డులోని ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షురాలు జండా ఆవిష్కరణ చేశారు ఐద్వా సంఘం ఏర్పడి 45 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జెండా ఆవిష్కరణ చేస్తూ అధ్యక్ష కార్యదర్శులు ఇందిర మాట్లాడుతూ 1980 సంవత్సరం 5వ సంఘం విధివిధానాలతో ఏర్పడింది ఆనాటి వీరవనితలు మోటూరి ఉదయం మొదటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా ఉండి రాజీలేని పోరాటాలు చేశారు ఆనాటి ఉద్యమానికి ఎందరో వీరవనితలు శ్రీకారం చుట్టి సారా తయారు లేకుండా మహిళలంతా పోరాటాల్లో పాల్గొన్నారు అప్పటినుండి ఇప్పటివరకు ఐద్వా స్త్రీల సమస్యల పట్ల నుండి పోరాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఓట్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప మహిళలకు రక్షణ కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారు రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్ల వివాహానికి తులం బంగారం నిరుద్యోగ భృతి డబుల్ బెడ్ రూమ్ ఉచిత విద్య అన్ని ఇస్తామని అంద లం ఎక్కారు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేకుంటే పోరాటాలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సుప్పరి మంగమ్మ కను కు భారతమ్మ వనిత కవిత రమ్య అంజమ్మ లలిత రాపోలు లక్ష్మమ్మ శైలజ భిక్షమమ్మ పావని మొదలగువారు పాల్గొన్నారు

## బొప్పని లింగయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*నకిరేకల్ .ప్రభాతవార్త .మార్చి 12*



శ్రీబీబీ స్కూల్లో 198687 సంవత్సరం లో 10 వ తరగతి చదివిన బొప్పని లింగయ్య. తేదీ 050325 నాడు (బుధవారం)అకాల మరణం చెందినాడు. అట్టి విషయం తెలుసుకున్న వారి చిన్ననాటి మిత్రులు బొప్పని లింగయ్య కుటుంబ సభ్యులను ఆర్థిక పరిస్థితి తెలుసుకొని వారికి శ్రీబీబీ 1986 87 అసోసియేషన్ ద్వారా ఆర్థిక సహాయం చేస్తే బాగుంటుందని వారి వాట్స్అప్ గ్రూప్లో ఇన్ఫర్మేషన్ ఇచ్చినాము అట్టి విషయం తెలుసుకున్న మిత్రులందరికీ బొప్పని లింగయ్య కుటుంబ సభ్యులకు స్వచ్ఛందంగా వారికి తోచిన సహాయం చేస్తూ మొత్తం 57,747/ (57 వేల ఏడు వందల నలభై ఏడు రూపాయలు) వసూలు చేశారు. అతి మొత్తం మంగళవారం నాడు స్వగృహంలో వారి కుటుంబ సభ్యులకు మొత్తం అందజేశాము. ఈ కార్యక్రమంలో అసోసియేట్ సభ్యులైన రావిరాల అశోక్ ,సూదిని శ్రీనివాస్ రెడ్డి, కాటమయ్య , దండ అశోక్ రెడ్డి, లింగాలవెంకటేశ్వర్లు, కందాల వెంకటరెడ్డి, యాతాకుల కీరణ, తిరుమలేష్, నిర్మల, నరసింహ, లీ శ్రీనివాస్, యాదగిరి,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## దామోదర్ మృతి పట్ల సంతాపం తెలిపిన సత్తయ్య



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 12** నార్కెట్పల్లి పట్టణానికి చెందిన సురభి ఉపేందర్ తండ్రి దామోదర్ రావు అనారోగ్యంతో అకాల మరణం చెందారు. బుధవారం ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొన్నారు.

# దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పైలెట్ పద్ధతిన రంగుండ్ల తండాను ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్

ఈ పథకాన్ని గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించిన్న జిల్లా కలెక్టర్

మౌలిక వసతుల కల్పనకై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రంగుండ్ల తండా సందర్శించారు

అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి

ఈ పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం నవంబర్ 15న లాంఛనంగా ప్రారంభించారు





**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మర్చి 12:** దర్తీ ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద తిరుమలగిరి సాగర్ మండలం, రంగుండ్ల తండాలో మౌలిక వసతుల కల్పనకై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం రంగుండ్ల తండాను సందర్శించారు. ఈ పథకం కింపనులు చేపట్టేందు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. "దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" పథకం కింద గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ పథకంలో భాగంగా గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ,పనులు చేపట్టడం, కనీస వసతులు ఏర్పాటు చేయడం వంటివి ఆయా శాఖల ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా రంగుండ్ల తాండలో జల్ జీవన్ కింద పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా వాన నీటి కట్టడాలను చేపట్టాలని, గ్రామంలో అన్ని ప్రభుత్వ సంస్థల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని, 10 హెచ్ పి సోలార్ పంప్ ఏర్పాటు చేయాలని, పబ్లిక్ టాప్ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని , ఐసిడిఎస్ ద్వారా అంగన్వాడీ నిర్మాణం, లైబ్రరీ, స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఎం ఎస్ ఎం ఈ కింద మిరప పంటకు సంబంధించి ఒక యూనిట్ ను ఏర్పాటు చేయాలని, వ్యక్తిగతంగా చేపలు పట్టుకునేందుకు ఒక ఎకరం స్థలంలో డేమాన్స్రేషన్ బ్లాక్ ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటల కింద సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ వంటివి ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం ద్వారా చేపట్టే పనులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన నిధులు సమకూర్చుడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని గిరిజన గ్రామాలలో" దర్తి ఆబ జన్ జాతీయ గ్రామ ఉత్కర్స్ అభియాన్" పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత సంవత్సరం నవంబర్ 15న లాంఛనంగా ప్రారంభించగా, జిల్లాలో ఈ పథకం అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ పైలెట్ పద్ధతిన ముందుగా రంగుండ్ల తాండను ఎంపిక చేసుకొని ఆ గ్రామంలో ఉన్న సౌకర్యాలు, కల్పించాల్సిన మౌలిక వసతులపై అధికారులు, గ్రామస్తులతో సమీక్షి ంచడం జరిగింది. జిల్లా ఇన్చార్జి గిరిజన అభివృద్ధి అధికారి మరియు గృహ నిర్మాణ శాఖ పి డి రాజకుమార్ ఎంపీడీఓ మళ్ళీశ్వర్ ఎస్ ఐ వీరశేఖర్ డీటీ నాగమణి మాజీ ఎంపీపీ అంగోత్ భగవాన్ నాయక్ బాలు నాయక్ హరి నాయక్ గ్రామస్థులు తదితరులు ఉన్నారు.




## సంకల్ప్ అమలుకు ప్రణాళిక రూపొందించాలి

నల్గొండ అదనపు కలెక్టర్( రెవిన్యూ) జె .శ్రీనివాస్



**నల్గొండ ప్రభాతవార్త మార్చి 12** నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు కోసం పక్కా ప్రణాళికలు రూపొందించాలని అదనపు కలెక్టర్( రెవెన్యూ) జె శ్రీనివాస్ అధికారులకు సూచించారు" స్కిల్ ఆక్వి జీ షణ్ .నాలెడ్జి అవేర్నెస్ ఫర్ లైవ్లీ ఫుడ్ ప్రమోషన్( సంకల్ప) కార్యక్రమంపై జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలెక్టరేట్లో బుధవారం నిర్వహించిన సమీక్ష లో ఆయన మాట్లాడారు జిల్లాలో వివిధ శాఖల ద్వారా నైపుణ్య అభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్ కింద చేపట్టే కార్యక్రమాలను సమన్వ యంతో నిర్వహించాలని సూచించారు ప్రస్తుత ట్రెండు డిమాండ్ ప్రకారం అవసరమైన కోర్సులు యువతకు శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్ పద్మ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ. ప్రభాతవార్త .మార్చి 12** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇతర ప్రాంతాలలో డిప్యూటేషన్ లో ఉన్న వారి డిప్యూటేషన్లను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు తెలిపారు . నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రి ,ప్రభుత్వ వైద్య కళాశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం తన ఛాంబర్లో రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ శివరాం ప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షి ంచారు. డిప్యుటేషన్ల రద్దు తో పాటు, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకిగాను అవుట్ సోర్సింగ్ పద్ధతిన నియమించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డి ఎం ఈకి వివరించారు. అంతేగాక ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్ ను త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బందిని పెంచడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఈ పోస్టుల భర్తీకి సాధ్యమైనంత త్వరగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని చెప్పారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ అరుణ కుమారి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, డి సి హెచ్ ఎస్ మాతృనాయక్, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

*చింతపల్లి,12మార్చి,ప్రభాతవార్త:*



చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బూరుగు పెద్ద మల్లయ్య స్మారక దేవరకొండ డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమై బుధవారం నాటికి ముగిసాయి. హోరాహోరిగా సాగిన ఈ క్రీడలలో చింతపల్లి యంసిసి మొదటి బహుమతి రూ. 30వేలు,షీల్డ్‌ను బూరుగు రవికుమార్‌వారి సహకారంతో చింతపల్లి ఎస్ఐ యాదయ్య అందజేశారు. రెండవ బహుమతి చింతపల్లి ప్రెస్‌క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 20వేలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం,స్థానిక మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అందజేశారు. టోర్నమెంట్ బెస్ట్ స్పైకర్ ,బెస్ట్ షట్టర్లకు రాఘవేంద్ర ఏజెన్సీన్ (ఫర్టిలైజర్స్) వారి సహకారంతో రూ. 3వేలు ,జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు ప్రెస్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో చట్లపల్లి ప్రసాద్, సదానందం, ఎల్లంకి అశోక్, వందనపు ఆంజనేయులు, నరసింహ, గోవింద్ యాదగిరి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పిఎస్ రిలే నిరాహార దీక్షలు

**చింతపల్లి,12మార్చి,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు కొడుదుటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్‌లు వెంటనే అమలు చేయాలని బుధవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయ కులు కృష్ణమాదిగ హాజరై మాట్లాడుతూ జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో 9 శాతం నుండి 11శాతం రిజర్వేషన్లు పెంచి వెంటనే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ 1, 2, హాస్టల్ వెల్ఫేర్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అన్ని రకాల పోటీ పరీక్షల ఫలితాల విడుదల వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం రాష్ట్ర నాయకులు వాంకుడోత్ బాల్‌సింగ్‌రెడ్డి, ఐక్యవేదిక చింతపల్లి మండల అధ్యక్షులు పున్‌రెడ్డి అశోక్‌రెడ్డి పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పిఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర జగన్, తెలంగాణ రాష్ట్ర కాన్సీరాం యువసేన అధ్యక్షులు బావండ్ల చెన్నయ్య, దేవరకొండ నియోజక వర్గం ఇన్చార్జ్ ఆరెకంటి యాదగిరి, కొడుదుటి శంకర్, ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు ఎలిమినేటి నరసింహ, మండల ఉపాధ్యక్షులు నల్ల కాశి, ఎమ్మెస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు నల్ల శ్రీకాంత్, నల్ల వెంకటయ్య, ఊరె భాస్కర్, ఆరెకంటి వెంకటయ్య, పేర్ల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం జన్మదిన వేడుకలు



**చిట్యాల రూరల్, మార్చ్ 12, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) మాజీ చైర్మన్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరుడు కాటం వెంకటేశం జన్మదినం సందర్భంగా వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అంతటి నర్సింహా గౌడ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం వెంకన్నను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీటు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగ వంతుడు వారికి సుఖసంతోషాలు, సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసా దించాలని, ప్రజల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని వారు ఆకాంక్షి ంచారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భగవంతుని ప్రార్థించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంతటి వెంకటేష్, దేశబోయిన మల్లేష్, అంశల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, గోలి సురేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ సమయపాలన పాటించాలి

*చింతపల్లి,12మార్చి,ప్రభాతవార్త:*



గ్రామాల్లోని రేషన్ డీలర్లు సమయ పాలన పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తహసీల్దార్ మంచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేశారు. డీలర్ ఇష్టానుసారంగా వ్యవ హరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటంలేదని తెలపడంతో షాపును సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ దుకాణదారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులను పంపిణీ చేయాలని అన్నారు. లేనిఎడల శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# టోల్‌రుసుం మినహాయింపు కోరుతూ చేపట్టిన అఖిలపక్ష పార్టీల ఆందోళన సక్సెస్

## ఉద్యమంతో దిగొచ్చిన టోల్‌గేట్ యాజమాన్యం

## టోల్‌రుసుం మినహాయింపుకు అంగీకారం

నేరేడుచర్ల,మార్చి12,(ప్రభాతవార్త:



మిర్యాలగూడ-కోదాడ రహదారిలో నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన టోల్‌గేట్ యాజమాన్యం స్థానికులకు టోల్‌రుసుము మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం అఖిలపక్ష పార్టీల నేతలు చేపట్టిన ఉద్యమం ఫలించి యాజమాన్యం అంగీకారంతో ఆందోళన ముగిసింది.బుధవారం అఖిలపక్షాల నేతలు చిల్లేపల్లి వద్ద రాస్తారోకో చేపట్టి గంటన్నర సేపు రోడ్డుపై బైఠాయించారు. రెండు వైపులా ట్రాఫిక్ స్తంభింప చేయటంతో సుమారు 5 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.భద్రాచలం నుండి జడ్చర్ల వరకు 167 నెంబర్ జాతీయ రహదారి ని నిర్మించారు.గత ఫిబ్రవరి నెల 7న చిల్లేపల్లి మూసీనది అవతల వైపు ఆలగడప శివారులో టోల్‌గేట్ ఏర్పాటుచేసి ఈ మార్గంలో వెళ్లే వాహనదారుల నుండి టోల్‌రుసుం వసూలు చేస్తున్నారు. అయితే నేరేడుచర్ల నుండి టోల్‌గేట్ ప్రాంతం వరకు కేవలం 5 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంది.నేరేడుచర్ల పట్టణ ప్రజలు ఉద్యోగ,వ్యాపార లావాదేవీలు, ఆరోగ్యఅవసరాల కోసం నిత్యం మిర్యాలగూడ కు రాకపోకలు సాగిస్తుంటారు.దీనివల్ల స్థానికులకు అదనపు భారంగా మారింది.నిబంధనల మేరకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల ప్రజలకు టోల్‌రుసుము నుండి మినహాయింపు ఇవ్వాల్సి ఉండగా టోల్‌గేట్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా బలవంతంగా వసూళ్లకు పాల్పడుతుంది.దీంతో నేరేడుచర్ల పట్టణ ప్రజలు పలుమార్లు వివిధ రూపాలలో యాజమాన్యంతో చర్చించారు. స్థానిక పోలీస్‌స్టేషన్ లో అఖిల పక్షనేతలు యాజమాన్యం చర్చలు జరిపారు.టోల్‌వసూలు రద్దు చేయాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో



యాజమాన్యానికి వినతిపత్రం కూడా సమర్పించారు.అయినా ఫలితం లేకపోవడంతో నేడు అఖిలపక్షం ఆధ్వర్యంలో మిర్యాలగూడ-కోదాడ రహదారిపై చిల్లేపల్లి వద్ద రాస్తారోకో చేపట్టారు.టోల్ మినహాయించేంతవరకు ఉద్యమం ఆపేది లేదని అఖిలపక్ష నేతలు హెచ్చరించి బైఠాయించడంతో భారీ సంఖ్యలో ద్విచక్ర వాహనాలు,బస్సులు,భారీ వాహనాలు నిలిచిపోయాయి. బస్సులోని ప్రయాణికులు ఎండతీవ్రతకు అసౌకర్యానికి గురయ్యారు.గమనించిన మిర్యాలగూడ,నేరేడుచర్ల పోలీసులు చొరవ తీసుకొని రాస్తారోకో వద్దకు టోల్‌గేట్ మేనేజర్ ఇబ్రహీం ఉద్యమాన్ని గమనించి స్థానికులకు టోల్‌వసూల్ రద్దు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.స్థానికుల వాహనాల ఆర్‌సి, ఆధార్‌కార్డు జిరాక్స్ సమర్పించి మినహాయింపు పొందాలని సూచించారు. ఈ రాస్తారోకో లో అఖిలపక్ష నేతలు కొణతం చినవెంకటరెడ్డి,నాగండ్లశ్రీధర్,దొండపాటి అప్పిరెడ్డి,బచ్చలకూరి ప్రకాష్,ధూళిపాల ధనుంజయనాయుడు, చిత్తలూరు పెద్దసైదులు,జయబాబు,సరికొప్పుల నాగేశ్వరరావు,మఠ్రు శ్రీనివా సరావు ,చిత్తలూరు సత్యనారాయణ,ఇంజమూరి వెంకటయ్య, రణపంగు నాగయ్య,యారవ సురేష్‌చౌదరి,సంకలమద్ది సత్యన ారాయణరెడ్డి,కొనతం నాగిరెడ్డి,గుర్రం మార్కండేయులు,బైరెడ్డి జితేందర్‌రెడ్డి, పొనుగోటి జంగయ్య,పాల్వాయి కృష్ణమూర్తి,తాళ్ల నరేందర్‌రెడ్డి, రాపోలు నవీన్,ఏ లక్ష్మి,మచ్చ శీను,చిట్యాల శీను, చింతమల్ల సైదులు, రమావత్ పాండునాయక్,గజ్జల కోటేశ్వరరావు,చిన్నపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు. నేరేడుచర్ల,పాలకవీడు,గరిడేపల్లి ఎస్సై లు రవీందర్,లక్ష్మినరసయ్య,నరేష్ లు ఆందోళనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బద్రతా చర్యలు చేపట్టారు. రాస్తారోకో అనంతరం ఇరువైపులా పెద్దఎత్తున స్తంభించిన ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

# పాడి రైతులకు పాల బిల్లులను సకాలంలో చెల్లించాలి

బీబీనగర్, మార్చి 12 (ప్రభాతవార్త:




ప్రభుత్వ పరంగా నడుస్తున్న విజయ డైరీ, మదర్ డైరీ లో పాడి రైతులకు పాల బిల్లులను సకాలంలో చెల్లించాలని, ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల బిల్లులను వెంటనే చెల్లించాలని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆల్వా మోహన్ రెడ్డి కోరారు. బుధవారం ఆంధ్రప్రభ దినపత్రిక తో మాట్లాడుతూ మదర్ డైరీ, విజయ డైరీ ల వల్ల పాడి రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని, నష్టాల్లో ఉన్న పాడి రైతులకు సుమారు మూడు నెలల నుండి బిల్లులు అందడం లేదని అన్నారు. 45 రూపాయలు ఉన్న ఒక లీటర్ పాల ధరను 36 రూపాయలకు తగ్గించి తీసుకుంటున్నారని, పాడి రైతులు విధిలేక మదర్ డైరీ, విజయ డైరీలకు పాలు అమ్ముకుంటుంటే మూడు నెలలకు కూడా బిల్లులు ఇవ్వకుండా రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, పశువులకు మేత, దాన, వాటికి ఏమైనా రోగం వస్తే మందులు కొనుగోలు చేయడానికి కూడా డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అటు భూగర్భ జలాలు అడుగంటి పోతుండడంతో పొలాలు ఎండిపోవడం, ఇటు పాల బిల్లులు రాక ఎన్నో సమస్యలతో రైతులు సతమతమవుతున్నారని, కనీసం కూరగాయలు, మందులు కొనుక్కోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి 15 రోజులకు ఒకసారి పాల బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకొని పాడి రైతులను ఆదుకోవాలని అన్నారు. లేదంటే రైతులతో కలిసి ప్రభుత్వం దిగివచ్చే వరకు ధర్నా కార్యక్రమాలు చేపడతామని, రైతులకు న్యాయం జరిగే వరకూ బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు.

# నీటి కోసం అలుపెరగని పోరు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

అడవిని సృష్టించిన మనిషి, నీటి కోసం గల్లి నుంచి ఢిల్లీ వరకు పెద్ద ఎత్తున ఉద్యమం చేసి ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లా వాసులకు తాగు సాగు నీటిని అందించిన జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ జన్మదినోత్సవం సందర్భంగా సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సూర్యాపేట జిల్లా రాఘవపురం గ్రామంలోని దుష్యార్ల సత్యనారాయణ అటవీ వనంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అంద చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చేసిన నీటి పోరాటాలను, జలసాదన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన నాయకత్వంలో సాగిన ఉద్యమం తో కరువు జిల్లా అయిన నల్గొండ జిల్లాలో కొంత మేర నేటి సమస్య తీరిందని, ఫ్లోరైడ్ ప్రభావం తగ్గిందని తెలిపారు. 72 సంవత్సరాల వయసు లోనూ చురుకుగా సామాజిక అంశాలపై, పెద ప్రజల సమస్యలపై ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన తనకు వున్న వ్యవసాయ భూమిలో అడవిని పెంచి పర్యావరణాన్ని కాపాడుతున్నారని చెప్పారు. దుశ్యర్ల సత్యనారాయణను ఆదర్శంగా తీసుకుని నేటి యువత విరివిగా మొక్కలు నాటి వృక్షాలుగా పెంచాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం



దష్యర్ల సత్యనారాయణ జీవితాన్ని, ఉద్యమ నేపథ్యాన్ని, ఆయన సృష్టించిన అడవిని పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. ఈ సందర్భంగా సత్యనారాయణ ఆయురారోగ్యాలతో, వంద సంవత్సరాలకు పైగా ఉత్సాహంగా, ఉల్లాసంగా జీవించేలా భగవంతుడు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి గారు, మోతే ఎస్ఐ యాదవేందర్ రెడ్డి మరియు సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ అర్వపల్లి ఉపేందర్, సీనియర్ సిటిజన్ పిచ్చమ్మ, నోముల శంకర్, క్రాంతి, సింగరి శివకుమార్, అన్వేష్, రాజ్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# యువ వికాసంలో రూ. 10 లక్షలు ఇవ్వాలి

మిర్యాలగూడ మార్చి 12 ప్రభాతవార్త



రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా బీసీలకు రూ. 10 లక్షలు రుణాలు ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. పట్టణం లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే బీసీల అభివృద్ధి కోసం బీసీ సబ్ ప్లాన్ ప్రవేశపెడతామని మొండిచేయి చూపిందని ఆరోపించారు. బీసీల సంక్షేమానికి ప్రతి ఆర్థిక ఏడాదిలో 20 వేల కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాల్సిందేనని అన్నారు. బీసీ జనాభా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య, కుమ్మరికుంట్ల సుధాకర్,దోనేటి శేఖర్ పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

## సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

బీబీనగర్, మార్చి 12 ప్రభాతవార్త

:మండలంలోని రాయరావుపేట్ గ్రామంలోని 178 సర్వే నెంబర్ లో పేదలకు ఇంటి పట్టాలు ఇచ్చిన స్థలంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రాయరావుపేటలోని సర్వేనెంబర్ 178 లో పేదలకు కేటాయించిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ రాయరావుపేట పేదలకు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇంటి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చినప్పటికీ ఇండ్ల నిర్మాణం చేపట్టలేదు. మధ్యన టిఆర్ఎస్ ప్రభుత్వం పోయి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ పేదలు సొంత ఇండ్లకు నోచుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేస్తామని చెప్పిన విధంగా రాయలవపేటలో ఇండ్లు లేని, ఇంటి జాగాలేని, ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు నివసిస్తున్న వారికి తక్షణమే ఇట్టి ప్రభుత్వ భూమిలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే సిపిఎం ఆధ్వర్యంలో పేదలు ఇండ్ల నిర్మాణం చేపట్టుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, పేదలు పోరుబోతుల సత్యనారాయణ, మెట్టు వినోద్ కుమార్, రంగ చిత్తం కుమార్, గద్దె రాజు, గద్దె యాదగిరి, ముసిరిగాని యాదయ్య, ఎరుకల అంజయ్య, పండాల సాధం, గాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాండం తొలుచు పురుగు, తెగుళ్ల నివారణకు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 12 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణం, మండలంలోని పంట పొలాలకు ఆశిస్తున్న కాండం తొలుచు పురుగులు, తెగుళ్ల నివారణకు వ్యవసాయాధికారుల సూచనల ప్రకారం నివారణ మందులు వాడి పంట పొలాలను రక్షించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని మగ్దుంనగర్ గ్రామంలో పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాండం తొలుచు పురుగు నివారణ కోసం కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు ఒక లీటర్ నీ టిలో కలిపి లేదా కొరాజెన్ 60 మి.లీ. ఎకరానికి టకమి 2 మి.లీ. ఒక లీటర్ నీటిలో కలిపి ఏదైనా మందు పిచికారి చేసినట్లయితే కాండం తొలుచు పురుగును ని వారించవచ్చని అన్నారు. అగ్గితెగులు నివారణ కోసం ట్రైసైక్లోజోన్ 120 గ్రాములు ఎకరానికి వాడుకోవాలని, లేదా కాన్‌గామైసిన్ 2 గ్రాములు ఒక లీటర్ నీటిలోకలిపి వాడాలని లేదా ఐసోప్రోథామోలిన్ 2 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేస్తే నివారించవచ్చని తెలిపారు. సుడిదోమ నివారణ కోసం పైమెట్రోజెన్ 120గ్రాములు ఒక ఎకరానికి లేదా ఇమిడాక్‌లోప్రిడ్ 60 మి.లీ ఎకరానికి లేదా ధియామెతాక్సిమ్ 80 లేదా 100గ్రాములు ఒక ఎకరానికి వాడినట్లయితే నివారించవచ్చ ని తెలిపారు. రైతులు పంట పొలాలకు వచ్చే తెగుళ్ల నివారణ కోసం స్థానికంగా ఉన్న వ్యవసాయాధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయాధికారి స్వర్ణ,విస్తరణ అధికారి ముస్తఫా,ప్రణయ్,రైతు కంచర్ల శ్రీధర్‌రెడ్డి, ఇతర రైతులు పాల్గొన్నారు.

# కళ్యాణానికి ముస్తాబైన శ్రీ గోపయ్య శ్రీ లక్ష్మీ తిరుపతమ

### ఈనెల 14న శ్రీ గోపయ్య శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ శాంతి కళ్యాణం

నేరేడుచర్ల మార్చి 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలోని శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ దేవాలయం నాలుగవ వార్షికోత్సవ సందర్భంగా ఈ నెల 14న శాంతి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లను పూర్తి చేశారు, ఆలయ పూజారి హరి సురేష్ కుమార్ శర్మ వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తిల ఆధ్వర్యంలో ఈనెల 14న ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యములు, సుప్రభాత సేవ, ఉదయం 9 గంటలకు విగ్నేశ్వర పూజ ,పుణ్యాహవచనము, రక్షాబంధనము, దేవత కలశ ఆ వాహనముల, పంచా మృతాభిషేకాలు, నూతన వస్త్రా లంకరణ, పుష్పాలంకరణ, పుణ ్యాప ాుతి, శ్రీ గోపయ్య శ్రీలక్షి ్మ తిరు పతమ్మ శాంతి కళ్యాణము, మధ్యాహ్నం ఒంటిగంటకు మహర్షి వేదన, నీరాజనం ,మం త్రపుష ్పములు, తీర్థ ప్రసాద వినియోగములు అనంతరం అన్నదానం సాయంత్రం నాలుగు గంటలకు ఊరేగింపు, ఈనెల 15 ఉదయం 7 గంటలకు బోనాల సమర్పణ కార్యక్రమాలు నిం ్ అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయ ్వం తం చేయాలని ఆలయ కమిటీ కోరారు



## గ్రూప్ 2 లో మెరిసిన గిరిజన తేజం

నేరేడుచర్ల మార్చ12 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం బూరుగుల తండ గ్రామానికి చెందిన మాలోతు తేజ గ్రూప్2 ఫలితాలలో 512 వ ర్యాంకు సాధించారు,గ్రూపు 2 జనరల్ ర్యాంక్ జాబితాలో లో 512వ ర్యాంక్ ఎస్ టి కేటగిరీలో 20వ ర్యాంక్ సాది ంచారు , మంచి సర్వీసులో ఉద్యోగం వస్తుందని అయ ఆశిస్తు న్నారు. మారుమూల గిరిజన తండాకు చెందిన రామ్లు కుమారుడు తేజ గతంలో రైల్వే శాఖలో లో 2 ఉద్యోగాలు సాధించి ప్రస్తుతం ఎస్ ఎస్ సి సి జి ఎల్ లో ఉద్యోగం చేస్తు గ్రూప్ 2 లో మంచి ర్యాంక్ రావడం గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు

## విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్లు పంపిణీ

నేరేడుచర్ల, మార్చి 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యనుభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు ముడుంబై రామానుజాచార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మంగతాయారు రూ. 10వేల రూపాయల విలువగల పరీక్షా ఫ్యాడ్లు, కంపాక్సు, పెన్నులు, పెన్సిల్స్ అందజేయగా బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు బట్టు మదు, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, సభ్యులు చింకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, చిత్రం విశ్వనాధం, తక్కెళ్ళ నాగార్జున, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణి

హుజూర్ నగర్ టౌన్, మార్చి 12, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ ఎస్ పి క్యాంపు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయబోయే విద్యార్థులకు గంజి చంద్రమోళి ఫౌండేషన్ చైర్మన్ గంజి శివ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడు తూ రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు శ్రద్ధగా, ఏకాగ్రతతో చదివి సన్న ద్ధం కావాలని కోరారు. దాతలు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎం డి ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ నలబోలు భూపాల్ రెడ్డి, వేముల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్ పాష, జక్కుల మల్లయ్య మేదర మెట్ల సుబ్బారావు, కర్న వెంకటే శ్వర్లు, బొడ్డు గోవిందరావు ముషం సత్యనారాయణ, కొండ లింగారావు, పుప్పాల రవి కుమార్,బెలిగిని హరీష్ యల్లయ్య,దేవరం వెంకటరెడ్డి సోమేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య

చౌటుప్పల్, మార్చి 12 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లికి చెందిన అంతటి జగన్(45) ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యవసాయ బావి వద్ద క్రిమి సంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. మృతుని భార్య అంతటి పద్మ పోలీసులకు బుదవారం చేసిన ఫిర్యాదు మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు ఇటీవల వ్యవసాయ పొలం వద్ద బోర్లు వేసినా నీరు లభించలేదని, వ్యవసాయ సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్న తరుణంలో వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వస్తానని చెప్పి వ్యవసాయ బావి వద్ద క్రిమి సంహారక మందు సేవించాడని, అక్కడి నుంచి కామినేని, యశోదా ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించినా ఫలితం లేకుండా పోయిందని తెలిపినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

## హుజూర్ నగర్ వార్త

## పుర వీధుల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు మార్చి 12 ప్రభాతవార్త



మండలంలోని రామాపురం, యతిం ాజపురంతండా గ్రామాల్లో బుధవారం పుర వీధుల పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులను, నర్సరీలను, హరితహారం మొక్కలను,పల్లె ప్రకృతి వనములను, మంచినీటి పథకములను, ఉపాధి హామీ పనులను ఎంపిడివో ఖాజాఅజ్గర్ అలీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గ్రామాల్లో పుర వీధుల పరిశుభ్రతకు ప్రతి ఒక ్కరు సహకరించాలని అన్నారు. దోమల వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని పుర వీధులను, మురికి కాలువలను పరిశుభ్రంగా ఉంచితే దోమలను నివారించవచ్చన్నారు. నర్సరీలకు, హరితహారం మొక్కలకు, పల్లె ప్రకృతి వనములకు మంచిగా నీరు పోయాలని, మంచినీటి పథకాల పట్ల, పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. మంచినీటి ట్యాంకులను తప్పనిసరిగా వారం రోజులకొకసారి పరిశుభ్రపరచాలని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీల కార్యదర్శులు దొంతగాని శ్యామ్‌కుమార్,గోరుగంటి దీప్తి తోపాటు గ్రామ పంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగణపతిస్వామివారికి ఘనంగా అర్చనలు, అభిషేకములు

మేళ్లచెరువు మార్చి 12 ప్రభాతవార్త



స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా కాలనీలో వేంచేసియున్న శ్రీవిజయగణపతి దేవాలయంలో బుధవారం సంద ర్భంగా అర్చనలు, అభిషే ములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అం ్చనలు, పూజలు అత్యంత ఘ నంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాద ాకృ ష్ణవ మూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిం ణ్‌శర్మ,స్వర్ణ యాజి వెంకటన ారాయణ,వామదేవ శివాచార్యతోపాటు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సమన్వయకర్తలుగా హసన్‌మియా, సైదులు యాదవ్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 12 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్తలుగా పట్టణ ానికి చెందిన షేక్ హస న్‌మియా, సైదు లుయా దవ్‌లను నియ మించినట్లు రాష్ట్ర కమిటి ప్రకటిం చింది. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన నియోజకవర్గ సమన్వయకర్తలు షేక్ హసన్‌మియా, సైదులుయాదవ్‌లు మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ శంకర్‌గౌడ్, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంఛార్జ్ మేకల సతీష్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. 2014 సంవత్సరం మార్చి 14 న జనసేన పార్టీ స్థాపించడం జరిగిందని, పార్టీ ఆవిర్భావ సభ పిఠాపురంలో ఈనెల 14న నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని కార్యకర్తలను, నాయకులను ఈ సందర్భంగా కోరారు.

# నమిల చెరువు నుండి అక్రమంగా

### ఇటుక బట్టీలకు మట్టి తరలింపు

### చర్యలు తీసుకోవాలంటూ రైతుల డిమాండ్

*రాజాపేట, మార్చి 12 ప్రభాతవార్త*

రాజాపేట మండలం నమిల గ్రామ పరిధిలోని చెరువు నుండి ఇటుక బట్టిలకు అక్రమంగా మట్టి తరలి వెళ్తుందని చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. బుధవారం చెరువు లోని ప్రదేశాన్ని నమిల గ్రామ పెద్దలు, రైతులు మాజీ ఎంపీటీసీ మేక రాజిరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు



మేకల రమేష్, మాయ కోటి రాజు, పండుగ పెద్దలు, నీళ శేఖర్, మార్కశివకుమార్ బృందం సందర్శించారు. అక్రమంగా మట్టి తరలింపు గత కొన్ని రోజులుగా సాగుతున్నట్లు వారు చెప్పారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాలి

*తుర్కపల్లి , మార్చి 12 ప్రభాతవార్త*

పర్యావరణాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షి ంచాలని పరిరక్షణ సమితి అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ అన్నారు .బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతి సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్లతో కలిగే అనర్థాలు, డ్రైనేజీ మ్యాన్ హోల్స్ నిండిపోవడం, తడి చెత్త కవర్లో వేసి పారవేయడం, పొడి చెత్తను వేరు పరచకపోవడం, ఆవులు ,గేదలు పశువులు, , పక్షులు, జలచరాలు, అన్ని కవర్లతో పాటు ఆహారం తినడం వలన మృత్యువాత పడుతున్నాయని అన్నారు. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో పార్సల్ తీసుకొని తినడం ద్వారా క్యాన్సర్ కు గురి కావడం జరుగుతుందని ,ఇట్టి విషయాలపై విద్యార్థిని విద్యార్థులను చైతన్య పరుస్తూ ఇంట్లో నుండి బయలుదేరేటప్పుడు సెల్ ఫోన్ తో పాటు చేతి సంచి తీసుకొని వెళ్లడం మన విధిగా బాధ్యతగా మారితేనే మనం పర్యావరణాన్ని రక్షి ంచుకునే



వారం అవుతామని అన్నారు. అనంతరం ప్రతి విద్యార్థికి ఉచితంగా చేతి సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు తల్లాడ రామచంద్రయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వాయి నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు కె శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు

## అయ్యప్ప సన్నిధానంలో అన్నదానం

*.ఆలేరు మార్చి 12 ప్రభాతవార్త*



ఆలేరు పట్టణం లో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్న సంతర్పణ కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేటి అజయ్, బోడపట్ల రాజశేఖర్, కుమార స్వామి, చిన్నంరాజు, అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అదే సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ మొరిగాడి వెంకటేష్, పత్తి వెంకటేష్, బోడపట్ల సిద్ధులు, సీస ప్రవీణ్, బండ శ్రీనివాస్, నరసింహారెడ్డి, పుప్పాల నవీన్, ఎలుగుల సాయి, బోడపట్ల రాజు, పత్తి విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## నాబార్డ్ వార్డర్ షర్ట్ కమిటీ చైర్మన్గా పాంగల బాలకృష్ణ ఎన్నిక

*తుర్కపల్లి , మార్చి 12 ప్రభాతవార్త*



మండలం పల్లెపహాడ్, మోతిరామ్ తండా గ్రామాల నాబార్డ్ వాటర్ షెడ్ కమిటీ చైర్మన్గా పాంగల బాలకృష్ణ, వైస్ చైర్మన్ గా దాసరి గురు శ్రీశైలం యాదవ్ను వాటర్ షెడ్ కమిటీ సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పల్లెపహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ పాంగల బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వాటర్షెడ్ కమిటీ చైర్మన్గా ఎన్నుకోవడం కమిటీ సభ్యులకు గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాగిల్లపురం రాజయ్య, వాటర్షెడ్ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు

## జూనియర్ లెక్చరర్ గా నియామక పత్రం అందుకున్న రఘునాథపురం వాసి గంధె తేజశ్రీ

*రాజపేట, మార్చి 12*



రాజాపేట మండలం రఘు నాథపురం గ్రామానికి చెందిన గంధె శంకర్ గీత ల కుమార్తె గంధె తేజశ్రీ ప్రభుత్వ జూనియర్ లె క్చరర్ గా ఎంపికై నియామక పత్రం అందుకున్నారు. హైదరా బాదులో జరిగిన ప్రత్యేక సమావ ేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనగా జూనియర్ లెక్చరర్లుగా ఎంపికైన వారినిద్దేశించి మాట్లాడి నియా మక పత్రాలు అందజేశారు. సూర్యాపేట జిల్లా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గణిత లెక్చరర్ గా నియమిస్తూ ఉత్తర్వుల కాపీని తేజశ్రీకి అందజేసి అభినందించారు. ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన గంధె తేజశ్రీ లెక్చరర్ గా ఎంపిక కావడం పట్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, రఘునాథపురం పట్టణ అధ్యక్షులు ఉప్పల సిద్ధి లింగం లు ఇతర ఆర్యవైశ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

## జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

*ఆలేరు ,12 మార్చి 12 ప్రభాతవార్త*



యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని చెయ్యాలని కళాశాల ప్రిన్సిపల్ అనుప నవీన్ కుమార్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీ ఆవరణలో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రుత్వ శాఖ భారత ప్రభుత్వం నెహ్రూ యువ కేంద్రం యాదాద్రి వారి ఆధ్వర్యంలో యువతకు దేశభక్తి స్ఫూర్తిని భారత స్వతంత్ర పోరాట విలువలను పునర్జీవింప చేయుటకై వికసిత్ భారత్ 247 లక్ష ్యంగా జిల్లాస్థాయి యువ ఉత్సవ కార్యక్రమాన్ని మార్చ్ 22న నిర్వహిస్తున్నట్టు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా లో 15 నుండి 29 సంవత్సరాల వయసు గల యువత పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ప్రవీణ్ సింగ్, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షుడు పూల నాగయ్య ,కొండ నాయక్, బాలలక్షి ్మ, వెంకటేష్, అనూష, పద్మారావు ,గోపి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ డిఈగా శ్రీనివాస్చారి

*మిర్యాలగూడ, మార్చి 12 ప్రభాతవార్త*



భువనగిరి టెక్నికల్ డిఈగా పనిచేస్తున్న శ్రీనివాస్చారి మిర్యాలగూడ విద్యుత్ డిఈగా బుధవారం బాధ్య తలను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లోఓల్టేజి స మస్య పరిష్కారం కోసం 107 ట్రా ఫార్మర్లకు ప్రతిపాదనలు పంపగా ఇప్పటి వరకు40 ట్రాన్స్ఫార్మర్లు వచ్చినట్లు తెలిపారు. మిగితా 67 ట్రాన్స్ఫార్మర్లు ఈనెలాఖరి వరకు రానున్నట్లు తెలిపారు. 11కెవి లైన్ల కొరకు 16 ప్రతిపాదనలు పంపగా 8 పూర్తి అయినట్లు తెలిపారు. 33 కెవి లైన్లకు 7 ప్రతిపాదనలు పంపగా మూడు పూర్తి అయినట్లు తెలిపారు. విద్యుత్ను నిరంతరాయంగా అందించనున్నట్లు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

*తుర్కపల్లి, మార్చి 12 ప్రభాతవార్త*



ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ నోవార్టీస్ సంస్థ వారి సహకారంతో పాఠశాల విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడు లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లను అందజేయడం అభినందనీయమని అన్నారు .ఈ కార్యక్రమంలో నోవార్టీస్ సంస్థ మేనేజర్ విజయ్, ప్రధానోపాధ్యాయురాలు మంజూషారాణి ,ఉపాధ్యాయులు, జయప్రద ,మహేష్, శ్రీనివాసులు, సుభాషిని, కవిత ,ఎల్ల స్వామి, మీనాక్షి ,విద్యార్థులు పాల్గొన్నారు

## జిల్లా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గిరెడ్డి పద్మకు అధనపు కలెక్టర్ చే సత్కారం

*రాజాపేట, మార్చి 12 ప్రభాతవార్త*



రాజాపేట మండలం నమిల అంగన్వాడి టీచర్ గిరెడ్డి పద్మను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ అంగన్వాడి టీచర్ గా ఎంపిక చేయగా బుధవారం అదనపు జిల్లా కలెక్టర్ గంగాధర్ చేతుల మీదుగా సత్కారం పొందారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గిరెడ్డి పద్మను శాలువాతో సత్కరించి, ప్రశంసా పత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గంగాధర్, పిడి నరసింహారావు, సిడిపిఓ స్వరాజ్యం, సూపర్వైజర్ రమణ, తోటి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థలంలో షెడ్లు నిర్మిస్తాం



తిరుమలగిరి మార్చి 12 ప్రభాతవార్త.

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రతి సీజన్లో అత్యధిక ధాన్యం ప్రతిరోజు వస్తుందని గతంలో మార్కెట్ యార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి స్థలం కేటాయించారని, ఆ కేటాయింపులను రద్దుచేసి ఆ షెడ్డు ని మార్కెట్ అవసరాలకు ఉపయోగిస్తామని తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ అన్నారు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారంతో ఆ స్థలంలో రైతులకు ఉపయోగపడే విధంగా షెడ్లు, భవనాల నిర్మిస్తామని ఆమె చెప్పారు. బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని అన్ని షెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ సీజన్లో ప్రతిరోజు మార్కెట్ యార్డ్ కు 30 వేల నుండి 50వేల బస్తాల ధాన్యం రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మార్కెట్ యార్డులో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మిస్తే ఇటు రైతులు, అటు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడతారని తెలిపారు. అవసరమనుకుంటే ఇంటిగ్రేటెడ్ మార్కెటు ను వేరే స్థలంలో నిర్మించడానికి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మార్కెట్ యార్డ్లో రైతులకు అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. మార్కెట్కు వచ్చిన ప్రతి ధాన్యం గింజకు గిట్టుబాటు ధర వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. మార్కెట్ యార్డ్ లోకి కోతులు మేకలు రాకుండా చుట్టూ సోలార్ పెన్సింగ్ నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు రాపాక సోమేష్, గాదరబోయిన ఉప్పలయ్య, మార్కెట్ ఇన్చార్జి కార్యదర్శి అనిల్, అబ్బాస్, సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రెండవ ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు



తిరుమలగిరి మార్చి 12 ప్రభాతవార్త.

ఎస్సీ వర్గీకరణ చేయకుండా గ్రూప్ 1 గ్రూప్టా 2 గ్రూప్ 3ఉద్యోగ నియమాకాలు ఆపివేయాలి. మాదిగ విద్యార్థులకు అన్యాయం చేయవద్దు. అసెంబ్లీ సాక్షి గా ముఖ్యమంత్రి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. మాదిగల్లో రాష్ట్ర ప్రభుత్వం పైపెరుగుతున్న ప్రజా వ్యతిరేకత అదే జరిగితే రేవంత్ రెడ్డి సర్కారుకు రాజకీయ పరాభవం తప్పదు.అని మహా జన సోషలిస్ట్ పార్టీ ( లీళీశి)ఉమ్మడి నల్గొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేపట్టకుండా గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 మరియు ఎలాంటిఉద్యోగ నియమాకాలు నిలిపివేయాలనిడిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణలో బాగంగా బుధవారనాడు తిరుమలగిరి మండల కేంద్రంలోని తహసిల్దారి కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నిరసన దీక్ష కార్యక్రమాన్ని 2వ రోజు కొనసాగించారు ఈ దీక్ష కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పట్ల రేవంత్ రెడ్డి సర్కారుకు సరైన చిత్తశుద్ధి లేదని వర్గీకరణ చేపట్టకుండానే అసెంబ్లీలో చట్ట రూపం దాల్చకుండానే ఆగమేఘాల మీద ఎప్పటి నుండో పెండింగ్లో ఉన్న గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ ఉద్యోగ ఫలితాలను నియమాకాలను చేపట్టి మాదిగ మాదిగ ఉపకులాలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించాలని వర్గీకరణ చేపట్టకుండా ఎలాంటి ఉద్యోగ నియమాకాలు చేపట్టవద్దని తెలిపారు. కానీ అదే జరిగితే మాదిగ మాదిగ ఉపకులల్లో రేవంత్ రెడ్డి సర్కార్ పై తీవ్రమైన వ్యతిరేకత మొదలవుతుందని అది ప్రజా అగ్రహంగా మారి రాబోయే రోజుల్లో ప్రభుత్వంరాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు.ఈ దీక్షా కార్యక్రమంలో..ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు కందుకూరి శ్రీను మాదిగ. డప్పు కళాకారుల సంఘం తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కందుకూరి రవి మాదిగ. బోడ సోమ బోడ బిక్షపతి పత్తేపురం ప్రభాకర్ పత్తేపురం వెంకన్న పోతరాజు ప్రవీణ్ కందుకూరి సోమేశ్వర్ కందుకూరి మహేష్ .ఎర్రబెల్లి శ్రీను బోడ అనిల్ పెండేల గణేష్ బోడ చరణ్. పేరాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారం ఔషధాలు తీసుకోవాలి

## టీవీ రోగులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

పోషకాహారం లోపం వల్ల టి బి వస్తుంది కాబట్టి పోషకాలతో కూడిన ఆహారం, మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో డి యమ్ హెచ్ ఓ కోటాచలం తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ టి బి రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి చేశారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టి బి ముక్త భారత్ అభియాన్ (పి యమ్ టి బి యమ్ బి ఎ )పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు.నిక్షయ్ శివిర్ ద్వారా టి బి రోగులకి అవగాహన, స్క్రీనింగ్ చేయుటకుగాను డిసెంబర్ 17 నుండి మార్చి 17 వరకు 100 రోజుల కార్యక్రమం లో భాగంగా జిల్లాలో 155 క్యాంప్ లు నిర్వహించామని,ఇంకా 20 క్యాంప్ లు మార్చి 17 లోపు పూర్తి చేస్తామని తెలిపారు.టి బి రోగులకి సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీ లు, ఇండస్ట్రీస్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్ర గా ఉండాలని తెలిపారు.జిల్లాలో 913 మందికి ప్రస్తుతం చికిత్స జరుగుతుందని అందరికి మార్చి నెలకి ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, 3 కేజీల బియ్యం, 30 గుడ్లు తో కూడిన ఫుడ్ బాస్కెట్ ని జిల్లా కలెక్టర్ నిక్షయ్ మిత్ర గా సొంతంగా టి బి రోగులకి పంపిణి చేశారు.ప్రతి ఒక్కరు ఆహారం మంచిగా తీసుకోవాలని,అందరికి టిబి తగ్గి ఆరోగ్యంగా ఉండాలని ఆనందంగా, సంతోషంగా కుటుంబ సభ్యులతో జీవితం గడపాలని ఏదైనా కార్యక్రమం లో మీ గ్రామాలకి వస్తే మిమ్మల్ని కలుస్తానని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ డి యమ్ హెచ్ ఓ మనోరమ, ప్రోగ్రాం అధికారిణి నాజీయా, పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి, డాక్టర్ రమ్య, డాక్టర్ హరి ప్రసాద్, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# చైర్మన్ కు ఘన సన్మానం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేణ రెడ్డిని భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలోబుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రివర్యులు రాం రెడ్డి దామోదర్ రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వేణ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది జరిగింది. ఈ కార్యక్రమంలో భానుపురి బిల్డర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పంతంగి దశరథ, అధ్యక్షులు కాతోజు శంకర్, ఉపాధ్యక్షులు ముశం హరి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్, సహాయ కార్యదర్శి నల్లగుంట్ల సాయి మేఘన మోహన్, కోశాధికారి ఒరుగంటి సంతోష్ కార్యవర్గ సభ్యులు కల్లూరు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.






# రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

## మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట



)రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేనారెడ్డి అన్నారు. బుధవారం పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేనారెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలో సూర్యాపేట మార్కెట్లో అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకులు అనుభవం కలిగిన వారికి డైరెక్టర్ పదవులు ఇవ్వడము సంతోషదాయకమని అన్నారు. మార్కెట్ పాలకవర్గం ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు ఉత్తమ్ కుమార్ రెడ్డి పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి జానారెడ్డి ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతానన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



పోలీస్ స్టేషన్స్ సందర్శనలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ బుధవారం సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, పోలీస్ స్టేషన్ నిర్వహణను, రిషెప్షన్ నిర్వహణ, ఫిర్యాదుల నమోదు పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, సి సి ఎస్ విభాగాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై సత్వరం స్పందించి దర్యాప్తు వేగంగా చేయాలని ఆదేశించారు, పిర్యాధుదారులకు భరోసా కల్పించాలని అన్నారు.ఎస్పీ వెంట సూర్యాపేట పట్టణ ఎస్ఐలు ఆంజనేయులు, ఏడుకొండలు, ట్రాఫిక్ ఎస్సై సాయిరామ్, సిబ్బంది ఉన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ కు రూ.5000 జరిమానా

రాజాపేట, మార్చి 12 ప్రభాతవార్త

రాజాపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమాని లింగం కు రూ.5000 రూపాయల జరిమానా విధించినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. రైతుల సహకారంతో పోలీసులు ట్రాక్టర్ ను పట్టుకోగా జరిమానా వేసినట్లు, మరోసారి పునరావృతం అయితే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు చెప్పారు.

## ప్రజా సమస్యలపై పోరాడే వారికే స్థానిక ఎన్నికల్లో పట్టం కట్టాలి

*చౌటుప్పల్, మార్చి 12 ప్రభాతవార్త*

స్థానిక సమస్యలపై నిరంతరం పోరాడే నాయకులనే స్థానిక ఎన్నికల్లో ఎన్నుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికలు, ఓటరు చైతన్యం కళా యాత్ర మండలంలోని పంతంగి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృదిద కోసం నిరంతరం పాటుపడే పాలకులను ఎంచుకోవడంతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రజానాట్య మండలి కళా జాత కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, రొడ్డ సోని, రత్నం శ్రీకాంత్, నేరడి మహేష్, నందగిరి వెంకటేశం, అంతటి



అశోక్, బోయ బాలనర్సింహా, చీరిక అలివేలు, రొడ్డ యాదయ్య, మీసాల లింగయ్య, బోయ మధు, ఎస్‌కె.మదార్, నక్క లింగస్వామి, రొడ్డ శివకుమార్, చేకూరి రమేష్, గుడ్డేటి సుజిత్, బర్రె రాజు, పెరియర్, సుక్క శ్రీకాంత్, రొడ్డ శ్రీకాంత్, బోయ పృద్వీరాజ్, బోయ సాయికిరణ్, పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుఆర్, ఈర్లపెల్లి ముత్యాలు, దేశపాక రవి, కొలుపుల వివేకానంద, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్ తదితరులున్నారు.




## అసెంబ్లీ సమావేశాల దృష్టా ముందస్తు అరెస్టులు



*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 12 ప్రభాతవార్త*

గత గ్రామ పంచాయతీ పాలకవర్గంకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సి న బకాయిలను విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడంతో పాటు అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాలను దృష్టిలో పెట్టుకుని మాజీ సర్పంచులు సుర్వి యాదయ్య గౌడ్, పానుగోతు పాండురంగా నాయక్, కట్టెల భిక్షం, దోనూరి శేఖర్‌రెడ్డి, మన్నె చిత్రసేనారెడ్డి తదితరులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా అరెస్టులు చేయడం సరికాదన్నారు. సర్పంచులకు రావాల్సి న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 12, ప్రభాతవార్త :*



వేసవికాలంలో డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా అందించడంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, చీఫ్ ఇంజనీర్ ఏ కామేష్ అన్నారు. బుధవారం పట్టణం లోని టీచర్స్ కాలనీలో ఓవర్ లోడ్ 100 కె వి ఎ ట్రాన్స్ఫార్మర్ ను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతుందని అందుకు అనుగుణంగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని గృహ, పారిశ్రామిక, వ్యవసాయ పొలాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఎస్ ఈ ఫ్రాంక్లిన్, డి ఈ వెంకట కృష్ణయ్య, ఏ డి ఈ నాగిరెడ్డి, ఏ ఈ రాంప్రసాద్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

*.మాడుగులపల్లి, మార్చి 12ప్రభాతవార్త*

మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన కొండా శ్రీను తండ్రి బక్కయ్య ( 35) సంవత్స రాలు గత కొంతకాలంగా తాగుడుకు బానిసై, మార్చి 10 తారీఖున మధ్యాహ్నా సమయంలో ఇంటి వద్ద ఎవరు లేని సమయం లో తన ఇంట్లో ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకోగా,కూలీ పనికి పోయి వచ్చిన తన భార్యకు విషయం తెలియడం తో, చికిత్స చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రి కి తరలించగా, మెరుగైన చికిత్స నిమిత్తం అక్కడి నుంచి అదేరోజు రాత్రి నల్గొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ,బుధవారం ఉదయం ఏడు గంటల సమయం లో చనిపోయినట్లు, మృతుడి భార్య రాజేశ్వరి, ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు (ఎస్ ఐ )ఎస్ కృష్ణయ్య తెలిపారు.

## వేణారెడ్డిని సన్మానించిన మాజీ ఎంపీటీసీలు

*నూతనకల్.. మార్చి 12 ప్రభాతవార్త...*



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన కొప్పుల వేణా రెడ్డిలను బుధవారం తాళ్ల సింగారం మాజీ ఎంపీటీసీలు మట్టపల్లి గంగయ్య యాదవ్ తండు రేణుక శ్రీనివాసులు సూర్యాపేట జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జటంగి లింగయ్య గ్రామ శాఖ మాజీ అధ్యక్షుడు చూడి రాఘవరెడ్డి మాజీ వార్డ్ నెంబర్ మట్టపల్లి వీరస్వామి జటంగి సౌనయ్య తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ చెల్లింపులపై అవగాహన సదస్సు

*గరిడేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త*



:డిజిటల్ చెల్లింపులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎఫ్ఐసి నోడల్ అధికారి రాజశేఖర్ కోరారు. మండల పరిధిలోని సర్వారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రోజురోజుకు డిజిటల్ చెల్లింపులు అధికమవుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన పెంచుకోవాల్సి న అవసరం ఉందన్నారు. డిజిటల్ చెల్లింపుల ద్వారా కలిగే ప్రయోజనాలు నగదు రహిత చెల్లింపులు చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు పై ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు బ్యాంకుల్లో పొదుపు చేసుకోవడం అలవాటు చేసుకోవాలని కోరారు. దీంతోపాటు ప్రధానమంత్రి ఇన్సూ రెన్స్ స్కీం లో అందరూ చేరాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ జగదీష్ తో పాటు ఫీల్డ్‌ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం రాష్ట ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి అరెస్ట్

*రాజాపేట, మార్చి 12 ప్రభాతవార్త*

రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డిని బుధవారం వేకువ జామున రాజపేట పోలీసులు అరెస్టు చేశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా ముట్టడికి బయలుదేరకుండా గుంటి మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని అరెస్టు వల్ల సమస్యలు పరిష్కారం కావని అన్నారు.



## ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట )*



హోళీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి కె. నరసింహా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు కృషితెలిపారు.పండుగ ఉత్స వం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఎస్పి తెలి పినారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్స వం జం ుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేసినారు.సి సి కెమెరాల నిఘా ఉన్నది, వాహనాల తనిఖీలు నిర్వహిస్తాం, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు అని ఎస్పి తెలిపారు.

## ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల పోస్టుకార్డు ఉద్యమాలు

*చౌటుప్పల్, మార్చి 12 ప్రభాతవార్త*



ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో భూ నిర్వాసితులైన రైతులు బుధవారం పోస్టుకార్డు ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. మండలంలోని మందోళ్లగూడెం, తాళ్లసింగారం గ్రామాలకు చెందిన వల్లూరి బోగయ్య, కంద శేఖర్‌రెడ్డి, దొనకొండ శంకరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రిపుల్ ఆర్ నిర్మాణంలో ఔటర్ నుంచి శాస్త్రీయబద్ధమైన 40 కిలో మీటర్ల మేర భూ సేకరణ చేపట్టాలన్నారు. ఈ మేరకు కేంద్ర రవాణా శాఖా మంత్రి నితిన్ గడ్కారీకి పోస్టు కార్డుల ద్వారా తమ నిరసన తెలపాలన్న లక్ష్యంతో శ్రీకారం చుట్టామన్నారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌లో భూములు కోల్పోతున్న ప్రతి భూ నిర్వాసితులు పోస్టుకార్డు ఉద్యమాన్ని మరింత ఉదృతం చేయాలన్నారు.

## బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించిన ఆలయ ట్రస్ట్ సభ్యులకు సత్కారం

*రాజపేట, మార్చి 12 ప్రభాతవార్త*

రాజపేట మండలం రేణికుంట గ్రామ పరిధిలోని శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రథమ వార్షిక బ్రహ్మోత్స వాలు ఆరు రోజులపాటు ఘనంగా సాంప్రదాయంగా నిర్వహించిన ట్రస్ట్ సభ్యులను రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆలయ ట్రస్ట్, అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు సత్కరించి అభినందనలు తెలిపారు. మొదటగా ఆలయంలోని సకల దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీగిరి సంకల్ప సిద్ది శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ట్రస్టు సభ్యులు వట్టం రాఘవేందర్, కూర బద్రీనాథ్, నాగిరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసరావు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్త జగదీశ్వర్, నంగునూరు రాజు, పెద్ది సంతోష్, ఉప్పల రమేష్, నంగునూరు సోమయ్య తదితరులు ఉన్నారు.

# ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు

## ఎల్బీనగర్ లో ఘనంగా స్వపరిపాలనదినోత్సవం

*గరిడేపల్లి, మార్చి 12, ప్రభాతవార్త :*



మండలంలోని ఎల్బీనగర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని చిన్నారులు ఉపాధ్యాయులు గా వేషాధారణ చేసి బోధించిన తీరు అందరిని అలరించింది. చిన్నారులు కావటంతో వచ్చి రాని మాటలతో ఉపాధ్యాయులుగా మారి వారిని అనుకరించే ప్రయత్నం అందరిని ఆకట్టుకుంది. హెడ్మాస్టర్ గా విగ్నేష్, ఎంఈఓ గా వైష్ణవి, డీఈవోగా రోష్ణ, ఉపాధ్యాయులుగా మాన్యశ్రీ, తన్మయశ్రీ, సాయి సింధు, కీర్తన, తనుశ్రీ పోషించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ సిహెచ్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, పి సి చైర్మన్ మరియమ్మ తో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిపోయిన వరి పొలాలను పరిశీలన

*తిరుమలగిరి మార్చి 12 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని మామిడాల గ్రామంలోని ఎండిపోయిన వరి పొలాలను బుధవారం నాడు మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పరిశీలించడం జరిగినది మండలం లో మొత్తం పూర్తిగా ఎండిపోయిన పంట పొలాలు 71 ఎకరాలుగా ఉన్నాయి ఇంకా 250 ఎకరాలు నీరు అందక ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయి, ఆయన చెప్పారు. భూగర్భ జలాలు పడిపోవటంతో బోర్లుకి నీరు అందక వరి పొలాలకి నీరు అందించే పరిస్థితులు రైతులకు లేదన్నారు పరిస్థితి ఇట్లా ఉంటే నీరు అందక వరి పొలాలను ఎండిపోవటం అనేది చాలా ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. రైతులు ఇలాంటి పరిస్థితులు పునరావతం కాకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు.

## ఘనంగా దుశర్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు

*మోతె.. మార్చి 12 ప్రభాత వార్త.*

.తనకు వారసత్వంగా వచ్చిన 70 ఎకరాల వ్యవసాయ భూమి లో అడవిని సృష్టించడంతో పాటు అందులో వివిధ రకాల పక్షులను, మొక్కలను పెంచి అందరికీ ఆదర్శంగా నిలిచిన ప్రకృతి ప్రేమికుడు, జాతీయ జలసాధన సమితి అధ్యక్షుడు దుశర్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలను శ్రీ వెంకటేశ్వర విద్యా నిలయం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి ఉపేందర్ ఆధ్వర్యంలో రక్త శిబిరం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి,జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ సతీష్, మోతే ఎస్సై యాదవేందర్ రెడ్డి ,ఫారెస్ట్ గైడ్స్ ఉపేందర్ ,రాజ్ కుమార్, పాఠశాల డీన్ మహమ్మద్ అజారుద్దీన్, సైదులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### .మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

*మోతె ...మార్చి 12 ప్రభాతవార్త.*

.ఇది కాలం తెచ్చిన కరవు కాదు... కాంగ్రెస్ తెచ్చిన కరవని, కాళేశ్వరం నీళ్లు విడుదల చేసి, ఎండిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులను దిగ్బంధం చేస్తామని, అవసరమైతే అసెంబ్లీని ముట్టడిస్తామని కోదాడ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, మాజీ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ లు అన్నారు. బుధవారం మోతె మండల పరిధిలోని బిక్య తండా, బల్లుతండా, లాల్ తండా, రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామాల్లో ఎండిపోయిన పొలాలను వారు పరిశీలించారు.రైతులతో కలిసి కాళేశ్వరం నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సారెస్పీ కాలువలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎండిన పంట పొలాలను అంచనా వేసి, ప్రతి ఎకరాకు రూ.30,000 నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కానరాని ళీళిళీశి నీళ్ల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న మోతె రైతులను ఆదుకోవాలన్నారు. అన్నదాతలు అరిగోస పడుతున్నారని తెలిపారు.సాగునీరందక పంటలు ఎండిపోవడంతో తీవ్ర ఆందోళనలో రైతన్నలు ఇబ్బందులకు గురవుతున్నారని వారు తెలిపారు. పొలాలు ఎండుతుంటే.. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, నీటి పారుదల శాఖ మంత్రి



ఉత్తమ్ కుమార్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లు పడుతుండగా.. కొందరు రైతన్నలు జీవాలకు మేతగా వదిలి వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మోతె మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, మండల నాయకులు నూకల యుగంధర్ రెడ్డి, మద్ది మధుసూదన్ రెడ్డి, మిక్కిలినేని సతీష్, నూకల శ్రీనివాస్ రెడ్డి, పల్సు మాల్సూర్, యూత్ అధ్యక్షులు జానీ పాషా, మండల నాయకులు కారింగుల శ్రీనివాస్ గౌడ్, దేవుల, గుండాల గంగులు, బుక్య బాబు, గాంధీ, కాంపాటి వెంకన్న, జీల్లెపలి ముత్తయ్య, పిట్టల నగేష్, సాజ్య, మండల నాయకులు, రైతులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడే తిరుపతమ్మ కళ్యాణం

*మోతె .. మార్చి 12 ప్రభాతవార్త.*



..శ్రీ తిరుపతమ్మ గోపస్వామి వారి కళ్యాణ జాతర మహోత్సవం ఈనెల 13, 14న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పగడాల వెంకట్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న స్వామి వారి కళ్యాణం, 14న ప్రభబండ్లతో స్వామివారికి బోనాల సమర్పణ జాతర మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కళ్యాణ, జాతర మహోత్సవం పురస్కరించుకొని దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## స్వేరోస్ మండల అధ్యక్షుడుగా దుర్గారావు

*.. మోతె... మార్చి 12 ప్రభాతవార్త.*



..మోతె మండల స్వేరోస్ నూతన అధ్యక్షుడిగా అన్నారిగూడెం గ్రామానికి చెందిన దున్నపోతుల దుర్గారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.బుధవారం మోతె మండల కేంద్రంలో జరిగిన స్వేరోస్ కార్యకర్తల సమావేశంలో జిల్లా నాయకులు నాగార్జున, శివకృష్ణ నియామక పత్రం అందజేశారు . అనంతర భీమ్ దీక్ష పోస్టర్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో మోతె పంచాయితీ కార్యదర్శి కొప్పుల బక్కయ్య, స్వేరోస్ సీనియర్ నాయకులు పల్లెల లక్ష్మణ్, ఎల్.ఎన్ రాజు,స్వేరోస్ మండల ప్రధాన కార్యదర్శి తుర్క మహేష్,ఉపాధ్యక్షులు నిమ్మనగోటి నవీన్ కుమార్,స్వేరో ఆర్గనైజింగ్ సెక్రటరీ లంజపల్లి వెంకటేశ్వర్లు,జనరల్ సెక్రెటరీ దోసపాటి తరుణ్,కోశాధికారి యాతాకుల ప్రభాకర్, ఉపేందర్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వానరునికి దహన సంస్కారాలు

*.నూతనకల్.. మార్చి 12 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరునికి బుధవారం ఆ గ్రామ ప్రజలు. యువకులు దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానరుడు (మారుతి) ఆంజనేయ స్వామికి ప్రతిరూపమని అలాంటి వానరుడు ఎక్కడ మృతి చెందినా చూసిన వారు కచ్చితంగా దహన సంస్కారాలు నిర్వహించాలని అలా నిర్వహించినట్లయితే మహా పుణ్యం కలుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నకరికంటి మధు, నకరికంటి శ్రవణ్,మల్లెపాక వెంకటేశు,సాయి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

*మద్దిరాల/ మార్చి: 12 ప్రభాత: వార్త :*



భావన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిక్షి ంచాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు బుధవారం నాడు మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) మద్దిరాల మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు మరికంటి ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం మెరుగుపరచాలని అన్నారు. లేబర్ కార్డులు, క్లైయిమ్ లు ఆన్లైన్లో అప్లై చేసుకోవడానికి అనేక సమస్యలు ఆన్లైన్లో వస్తున్నాయని వీటిని తక్షణమే పరిష్కరించాలని అన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి రాం నరసయ్య ,మండల అధ్యక్ష కార్యదర్శులు మరికంటి ఉపేందర్, బరపటి శీను, మండల కమిటీ సభ్యులు వీరబోయిన రాములు,సుంచు గోపయ్య, చెడుపాక రాంబాబు, రాంపాక ఉప్పలయ్య, బరపటి వెంకటయ్య, మాతంగి ఉప్పలయ్య, ఉండాడి ఉపేందర్, మేరి కృష్ణ, తాళ్లపల్లి బిక్షం, నారాయణ, అనిల్, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*మద్దిరాల/ మార్చి 17 :ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పోలుమల్ల గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా అధికారులు ప్రజాప్రతినిధులు గా వ్యవరించారు ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జహీర్, ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి మ్మ, కాసర్ల వెంకన్న,ఉమారాణి, బయ్య రేణుక,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరు అశోక్ కు సన్మానం

రాజాపేట, మార్చి 12 ప్రభాతవార్త రాజపేట మండల కేంద్రానికి చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ ను బుధవారం పలువురు ఆయన నివాస గృహంలో పుష్పగుచ్ఛము శాలువాతో సత్కరించి అభినందించారు. ఏబీవీపీ మాజీ మండలాధ్యక్షులు గుజ్జుక వెంకటేష్, ఉపాధ్యక్షులు నారెడ్డి శేఖర్ రెడ్డి, నర్సాపురం గ్రామ శాఖ మాజీ బిజెపి అధ్యక్షులు బాల్ద సతీష్ తదితరులున్నారు.

# క్రమబద్ధీకరణకు ఉత్సాహం చూపుతున్న దరఖాస్తుదారులు

### రిబేట్‌సదుపాయాన్నిఉపయోగించుకోవాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*




ఎల్ ఆర్ ఎస్ ద్వారా ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకునేందుకు స్వతహాగా ముందుకు వస్తున్నారని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎల్.ఆర్. ఎస్ ద్వారా ప్రజలకు వెసులుబాటు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోని తమ ప్లాట్లను రెగ్యులరైజేషన్ చేసుకోవాలని కలెక్టర్ తేజస్ అన్నారు బుధవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఎల్లారేస్ అవగాహన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఫీజు చెల్లి ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు రిబేటును మినహాయిస్తూ వెంటనే ల్యాండ్ రెగ్యులైజేషన్ కు సంబంధించిన ప్రోసోడింగ్ లు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. సూర్యాపేట మున్సిపాలిటీలో ఇప్పటి వరకు 961 మంది ఫీజు చెల్లింపులు పూర్తి చేశారని ఎల్లారేస్ క్రింద 4 కోట్ల 88 లక్షల రూపాయలు రుసుము వసూలు అయిందని, ఈరోజు 36 మంది ఫీజు చెల్లింపు చేశారని ఎల్ఆర్ఎస్ క్రింద19,66,000 రుసుము వసూలూ అయిందని కలెక్టర్ వివరించారు. మిగతా దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువులోపు ఎల్ ఆర్ ఎస్ చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రిబేటు సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని హితువు పలికారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం అన్ని మున్సిపాలిటీలలో హెల్ప్ డస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు తమ సందేహాలను హెల్ప్ డస్కులలో సంప్రదించవచ్చు అని తెలిపారు. బఫర్, ఎఫ్ టి ఎల్, చెరువులు, కుంటలు వంటి నిషేధిత జాబితాలో ప్రాంతాలను మినహాయిస్తే, ఇతర ప్రాంతాలలోని ప్లాట్లకు ఆన్లైన్ లో సులభంగా అనుమతి లభిస్తుందని అన్నారు. చెరువులు నీటి వనరులకు సమీపంలో కనీసం 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు రెవెన్యూ, నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరి అని కలెక్టర్ వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90 శాతం రిఫండ్ అవుతుందని 10!! ప్రాసెసింగ్ చార్జెస్ కింద తీసుకుంటారని అన్నారు. స్థలాల క్రమబద్ధీకరణకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,అర్హత ఉన్న ప్రతి ఒక్కరు తమ స్థలాలను ఎల్. ఆర్.యస్ ఫీజులు చెల్లించినట్లయితే వెంటనే ప్రొసీడింగ్ జారీ చేస్తామని తెలిపారు. ది 26 8 2020 నాటి వరకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ కలిగి గతంలో ఎల్ ఆర్ ఎస్ కొరకు ఒక వెయ్యి రూపాయలు చెల్లించిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ లాగిన్ ద్వారా ఫీజు చెల్లించి ఫీజులు 25!! పొందాలని అన్నారు. అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేస్తే రానున్న కాలంలో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యే ఆస్కారం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్ అంబేద్కర్ టిపిఓ సోమయ్య, టి పిఓ ఎస్ శశికుమార్, ఆర్ఓ కళ్యాణి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో ఇది రహదారినేనా ఇలా తవ్వి అలా వదిలేసారు

**ప్రయాణికులకు తప్పని నరకయాతన పట్టించుకోని అధికార యంత్రాంగం**

**తరచూ చోటు చేసుకుంటున్నా రోడ్డు ప్రమాదాలు**

**రెండు నెలలుగా ఆగచాట్లు పడుతున్న ప్రయాణికులు, ప్రజలు**

*ఆలేరు, మార్చి 12 ప్రభాతవార్త :*

ఇలా రోడ్డు పనులను తవ్వి..అలా వదిలేయడంతో నిత్యం ప్రయాణికులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకోని నరకయాతన అనుభవిస్తూ ప్రయాణం చేయాల్సిన దుస్థితి నియోజకవర్గ మండల కేంద్రానికి కూత వేట దూరంలో నెలకొన్నది. నిత్యం ప్రయాణికులు రద్దీగా తిరిగే ఆలేరు మున్సిపాలిటీ కేంద్రం నుంచి బహదూర్ పేట వయా అమ్మనబోలు వెళ్లే రోడ్డు అడుగు తీసి అడుగు వేయలేనంత పరమ చెత్తగా తయారైంది .ఈ రోడ్డు మీద నుంచి ప్రయాణం చేయాలంటే బిక్కుబిక్కుమంటూ అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తే గుత్తేదారులు మాత్రం ఇలా రోడ్డు పనులు తవ్వి అలా వదిలేశారు. కోట్ల రూపాయల వ్యయంతో రోడ్డు మంజూరై నెలలుగాచి పోతున్న పనులు మూడు అడుగులు ముందుకు ఆరడుగుల వెనుక కు అన్న చందనంగా సాగుతున్న సంబంధిత అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.



దీంతో ఉన్న మట్టి రోడ్డు దెబ్బ తినడంతో పాటు ప్రస్తుతం తవ్వి వదిలేసిన రోడ్డు పనులతో దుమ్ము ధూళి కళ్ళల్లో పడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇంతటి పరమ చెత్తగా మారిన రోడ్డుపై ప్రయాణం చేస్తుంటే ఎప్పుడు ఏ ఉపద్రవం ముంచుకొస్తుందోనని ప్రయాణికులు బిక్కుబిక్కుమంటూ సాహసం చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం ప్రయాణికులు అరిగోసల పడుతున్న రోడ్డు పనులను తక్షణమే ప్రారంభించేలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# తొలగించిన ఉద్యోగులను విధులలోకి తీసుకోవాలి

*భువనగిరి రూరల్ మార్చి12 ప్రభాతవార్త*



: జుక్షి యో టెక్నాలజీ సంస్థలో తొలగించిన 450 మంది ఉద్యోగులను వెంటనే విధులలోకి తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ భూపాల్ డిమాండ్ చేశారు.గురువారం సిఐటియు జిల్లా కమిటి సమావేశం భువనగి స్థానిక జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు దాసరి పాండు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిఐటియు ముద్రించిన నూతన సంవత్సర డైరీ ని ఆవిషకరించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన భూపాల్ మాట్లాడుతూ,... భువనగిరి పట్టణంలో సుమారు 900 మంది ఐటీ ఉద్యోగులతో కొనసాగుతున్న సంస్థ ఒకేసారి కనీస ముందస్తు నోటీసులు లేకుండా 750 మంది ఉద్యోగులకు పైగా తొలగించడం చట్ట విరుద్ధమని తక్షణమే తొలగించబడిన వారిని విధుల్లోకి తీసుకోవాలని చట్టం ప్రకారం వారికి రావాల్సిన బెనిఫిట్స్ ని వెంటనే అందజేయాలని లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.తెలంగాణ ఏర్పడిన నుండి కనీస వేతనాల, జిఓ లను ప్రభుత్వం విడుదల చేయలేదని 73 షెడ్యూల్ పరిశ్రమలో పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచుతూ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిధిలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మందికి ఈ జి ఓ లు వర్తిస్తాయని తెలియజేశారు.కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం , జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, గొరిగే సోములు , జిల్లా సహాయకార్యదర్శి మాయ కృష్ణ ,జిల్లా కమిటి సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ , పైళ్ల గణపతిరెడ్డి,పొట్ట యాదమ్మ ,పోతరాజ్ జహంగీర్ ,బత్తుల దాసు , పుప్పాల గణేష్ , కందాడి దేవేందర్ రెడ్డి,కూరెళ్ల నర్సింహ , గడ్డం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వానరునికి దహన సంస్కారాలు

*.నూతనకల్.. మార్చి 12 ప్రభాతవార్త.*

.మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వానరునికి బుధవారం ఆ గ్రామ ప్రజలు. యువకులు దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానరుడు (మారుతి) ఆంజనేయ స్వామికి ప్రతిరూపమని అలాంటి వానరుడు ఎక్కడ మృతి చెందినా చూసిన వారు కచ్చితంగా దహన సంస్కారాలు నిర్వహించాలని అలా నిర్వహించినట్లయితే మహా పుణ్యం కలుగుతుందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నకరికంటి మధు, నకరికంటి శ్రవణ్,మల్లెపాక వెంకటేశు,సాయి,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం పెద్దమనుషులు.. రాత్రిపూట దొంగలు

**రేణిగుంట, బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక తరలిస్తూచలామణి**

**అడుగంటిన భూగర్భ జలాలు మురికి నీరే పంటలకు జీవం**

*రాజపేట, మార్చి 12 ప్రభాతవార్త*

రాజపేట మండలం రేణిగుంట బేగంపేట గ్రామాల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలింపు మాఫియా ఉదయం పెద్దమనుషులుగాను రాత్రిపూట దొంగలుగాను చలామణి అవుతున్నారు. వివిధ పార్టీలను అడ్డం పెట్టుకొని అడ్డగోలు ఇసుక రవాణా ఇతర మండలాలు ఇతర జిల్లాలకు నిరంతరం చేస్తూనే ఉన్నారు. అటు పోలీసులు ఎటు రెవెన్యూ అధికారుల కల్లుగప్పి, మాయమాటలు చెప్పి లక్షలు గడిస్తున్నారు. వాగులో నీరు ప్రవహిస్తున్నప్పటికీ అవేవీ వారికి అడ్డు కావడం లేదు. జెసిబి సాయంతో ఇసుకను ప్రత్యేక దారులు వేసుకొని, అడ్డు వచ్చిన వారెవరైనా వారిని బెదిరించి ఇసుక అక్రమ వ్యాపారం కొనసాగిస్తూనే ఉన్నారు. కొందరు పెద్దమనుషులుగా చెప్పుకుంటూ ఇసుక రవాణా కోసం ప్రత్యేకంగా ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. అక్రమ ఇసుక వ్యాపారంపై ప్రశ్నించిన వారిని, విమర్శించిన వారిని కొందరు వ్యక్తులు బెదిరించడం, చంపేస్తానని హెచ్చరించడం వరకు వారి నిర్వాకం వెళ్ళింది. అక్రమ ఇసుక వ్యాపారస్తుల మాఫియా సామ్రాజ్యం రోజు రోజుకు విస్తరిస్తూ అవసరమైతే సన్న ఇసుకను కూడా జాలి పట్టి 7000 రూపాయలకు ట్రాక్టర్ చొప్పున డెలివరీ చేస్తున్నారు. మామూలు ఇసుక 4000 రూపాయలు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగిస్తున్నారు. రైతులు అఖిలపక్ష నాయకులు ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. ఫిర్యాదుల చేసిన వారిపై ఇసుక రవాణా దొంగలు బెదిరింపులు, బ్లాక్ మెయిల్ కు గురి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో రైతులు అఖిలపక్ష నాయకులందరూ కలసి రేణిగుంట బేగంపేట వాగు నుండి అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వాగు పక్కన ఉన్న వ్యవసాయ బావులు సైతం నీరు లేక ఎండిపోవడంతో, వంట పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదనతో తెలిపారు. కొందరు రైతులు మురికి నీటిని పంట పొలాలకు తరలించి పంటలను రక్షి ంచుకునే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు. కొందరు దొంగల వల్లే రైతుల ప్రజలు నష్టపోతున్నట్లు, భవిష్యత్తులో మరిన్ని కష్టాలు ఎదురయ్యే పరిస్థితులు ఉన్నాయని అఖిలపక్ష నాయకులు వివరించారు. అక్రమ ఇసుక రవాణాపై గ్రామ కార్యదర్శులకు మండల ప్రత్యేక అధికారులకు పోలీసులకు రెవెన్యూ మైన్స్ అధికారులకు కూడా ఫిర్యాదులు చేసినట్లు చెప్పారు.

